ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 20.08.2025 | సంపుటి : 12 సంచిక : 32 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

న్యాయదిగ్గజం

# రాజ్యాంగ పరిరక్షణకు ఇండియా కూటమి అస్త్రం



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుగులేని 'సుదర్శన' చక్రం

- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఎంపిక ఓ కీలకమలుపు
- ఈ ఎన్నిక భావజాల యుద్ధంగా అభివర్ణిస్తున్న కూటమి నేతలు
- 50 ఏండ్లుగా ఎనలేని సేవలు.. ఎన్నో చారిత్రాత్మక తీర్పులు
- దేశప్రజలకు అత్యంత సుపరిచితులుగా 'బిఎస్ఆర్'
- సామాజిక న్యాయం పట్ల నిబద్ధత గల వ్యక్తిగా గుర్తింపు
- దేశ రాజకీయాల్లో కీలక పరిణామంగా భావిస్తున్న విశ్లేషకులు

దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామం..! ఏకపక్షంగా సాగిపోతుందని ఊహించిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఇక హోరాహోరీ ఖాయం. భారతదేశ ప్రఖ్యాత న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం సంచలనంగా మారింది. ఐదు దశాబ్దాలకుపైగా న్యాయపరమైన అంశాల్లో, సామాజిక, రాజకీయ రంగాల్లో దిక్సూచిగా మారిన ఆయన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలవడం రాజకీయాల్లో మలుపుగా భావిస్తున్నారు. అపార అనుభవం, నిబద్ధత, అంకితభావం కలగలిసిన ఆయన.. పౌర, రాజ్యాంగ, రెవెన్యూ క్రిమినల్ కేసుల్లో ఎన్నో చారిత్రాత్మక తీర్పులిచ్చారు. వ్యవసాయ కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగి సర్వోన్నత న్యాయస్థానంలో అత్యున్నత పదవిని అధిరోహించిన సుదర్శన్ రెడ్డి.. ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయనుండటం భారత రాజకీయాల్లో ఆసక్తిక రంగా మారింది. దేశప్రజలకు సుపరిచితులైన ఆయనకు అన్నివర్గాలూ, వివిధ రాజకీయ పార్టీల నుంచి మద్దతు లభించడం విశేషం..! కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ విషయాన్ని ప్రకటించగానే ఇండియా కూటమిలోని అన్నిపక్షాలూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.



ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఎంపికైన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఇండియా కూటమి ఎంపీలు

**హైదరాబాద్ బ్యూరో, ఆగస్ట్ 19 (జనంసాక్షి) :** జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి 1946 జుల్కై 8న తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, ఆకుల మైలారం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 1971లో న్యాయ శాస్త్రంలో డిగ్రీ పొందారు. అదే సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. ప్రముఖ న్యాయవాది కె.ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాద వృత్తిని ప్రారంభించిన ఆయన, హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ మిగతా 2లో..

## ఆత్మప్రభోదానుసారం ఓటు వేయండి

### తెలంగాణ,ఏపీ ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం
- పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దామని వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** పార్టీలకు అతీతంగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్ర పతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండి యా కూటమి అభ్యర్థిగా మిగతా 2లో..

### జస్టిస్ సుదర్శన్ రెడ్డి బయోగ్రఫీ


*జననం : జులై 8, 1946, రంగారెడ్డి జిల్లాలోని ఆకులమైలారం గ్రామం*

*విద్య : ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రం*

*వృత్తి : 1971లో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు. కొంతకాలం కేంద్ర ప్రభుత్వానికి అదనపు స్టాండిరగ్ కౌన్సెల్‌గా, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి న్యాయ సలహాదారు, స్టాండిరగ్ కౌన్సెల్‌గానూ పనిచేశారు.*

*శాశ్వత న్యాయమూర్తి : 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి, 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2007లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 2011లో పదవీ విరమణ, 2013లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి (రిటైర్డ్) గోవా మొదటి లోకాయుక్తగా పనిచేశారు.*





## జస్టిస్ ఘోష్ నివేదికను కొట్టివేయండి

### కమిషన్‌కు విచారణ అర్హత లేదు

### మా విజ్ఞప్తులను పరిగనలోకి తీసుకోలేదు

### హైకోర్టులో కేసీఆర్,హరీశ్ పిటిషన్లు

**హైదరాబాద్,(జనంసాక్షి):** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి మిగతా 2లో..

## రాధాకృష్ణను బలపరచండి

### ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ప్రతిపక్షాలు మద్దతివ్వాలి: ప్రధాని

**న్యూఢల్లీ(జనంసాక్షి):** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థికి ప్రతి పక్షాలు మద్దతివ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ప్రతిపక్షాలు సహా అన్ని పార్టీలు సహకరించాలని మోదీ విజ్ఞప్తి చేసినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మిగతా 2లో..

2040లోపు మరింత మంది

## వ్యోమగాములను తయారుచేసుకోవాలి

- శుభాంశు శుక్లా అనుభవం.. గగన్‌యాన్‌కు అవసరం: మోదీ
- జంబో రాకెట్ నిర్మిస్తున్నాం దాని ఎత్తు 40 అంతస్తులంత ఉంటుంది
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

2లో..

వరద ఉధృతిని ఎప్పటికప్పుడు

## పర్యవేక్షించాలి

### సత్వరమే నష్ట నివారణ చర్యలు చేపట్టాలి: మంత్రి ఉత్తమ్

### నిరంతర సాగునీటి సరఫరాకు ఆదేశాలు



**హైదరాబాద్(జనంసాక్షి):** భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో పాటు కృష్ణా,గోదావరి నదుల నీటి ప్రవాహం ఉధృతం అవుతున్న దృష్ట్యా నీటిపారుదల శాఖాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల ఉధృతికి ఎక్కడైనా గండ్లు పడితే సత్వరం పూడ్చివేత చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశిం చారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయా నికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున తాజాగా వస్తున్న నీటి ప్రవాహాలతో రాష్ట్రంలోని నీటి ట్యాన్క్ లు అన్ని నింపాలన్నారు.తద్వారా రైతాంగానికి సంవత్సరం పొడవునా నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు.తాజాగా సంభవిస్తున్న వర్షాలతో గోదావరి జలాశయాలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపద్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు,నిజమాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టులను సందర్శించి సమీక్షించ నున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో తాజాగా కురుస్తున్న వర్షాలతో రోజు రోజుకు మిగతా 2లో..

## త్వరలో పుతిన్,జెలెన్‌స్కీ సమావేశమవుతారు

### వారిరువురు అమెరికాలో కలుస్తారు : ట్రంప్

### ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటీ అనంతరం కీలక ప్రకటన

**వాషింగ్టన్(జనంసాక్షి):** ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అనంతరం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్‌స్కీ ఇరువురు సమావేశమయ్యేందుకు అమెరికా ఏర్పాట్లు చేస్తోందంటూ పేర్కొన్నారు. సుమారు నాలుగేళ్ల యుద్ధాన్ని ముగించేందుకు ఇది కీలక అడుగుగా అభివర్ణించిన ఆయన.. దీర్ఘకాలికశాంతి కోసం ప్రయత్నిస్తామన్నారు." వైట్‌హౌస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, జర్మనీ ఛాన్సలర్ మిగతా 2లో..





భారత్‌కు ఎరువుల సరఫరాకు


## చైనా ఓకే..

### యంత్రాల సరఫరాకూ సిద్ధం

### ఇరు దేశాల సంబంధాల్లో కీలక మలుపు..

### చెనాతో సరిహద్దు పరిస్థితులు మెరుగుపడ్డాయి: అజిత్ డోభాల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్– చైనా సంబంధాలు ఉద్రిక్తతల దశ నుంచి సాధారణ స్థాయికి క్రమంగా చేరుకుంటున్నాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలుసుకున్నారు.ఈ సందర్భంగా వాంగ్ యి తమ దేశం భారత్‌కు అవసరమైన ఎరువులు, అరుదైన మిగతా 2లో..



## ఆగని ప్రమాదాలు.. పోతున్న ప్రాణాలు

### మొన్న రామాంతపూర్ తరహాలోనే నిన్న బండ్లగూడ, అంబర్‌పేట్‌లో విషాదాలు

### గణేశ్ విగ్రహాలు తరలిస్తుండగా విద్యుత్‌ఘాతాలు.. రెండు ఘటనల్లో ముగ్గురి మృతి

**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలోని పాతబస్తీ బండ్లగూడలో విషాదం చోటు చేసుకుంది. గణేశ్ విగ్రహాన్ని తరలిస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఇద్దరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి.విద్యుత్ తీగలను కర్రతో పైకి లేపుతున్న క్రమంలో షాక్ తగిలి ప్రమాదం జరిగింది. మరోవైపు అంబర్‌పేట్‌లో రామ్ చరణ్ అనే యువకుడు ఇదే విధంగా విగ్రహం తరలిస్తుండగా.. అడ్డు వచ్చిన విద్యుత్ తీగలను తొలగిస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం రాత్రి రామంతాపూర్ కృష్ణాష్టమి ఎేడుకల్లో విద్యుదాఘాతానికి గురై ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. రెండు రోజుల వ్యవధిలో మూడు విద్యుత్ మిగతా 2లో..

## ఉరకలేస్తున్న గోదారి.. ఉధృతంగా కృష్ణమ్మ..

### భద్రాచలం వద్ద 37.3 అడుగులకు చేరిన ప్రవాహం






*ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోనూ వరద తాకిడి పెరిగింది. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటివట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది*

ఇకపై ఆన్‌లైన్ బెట్టింగ్

## నేరమే..

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం!




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది.దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో పెచ్చరిల్లుతున్నాయి. ఈ యాప్స్‌కు బానిసలై కొందరు అప్పుల ఊబిలో చిక్కుకోగా.. మరికొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయినప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## ఇక రైల్వేస్టేషన్లలోనూ లగేజీకి లెక్కే..

గరిష్ఠంగా 70 కిలోలు తీసుకెళ్లొచ్చు.. అంతకుమించితే జరిమానా.. 9లో

# జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి

తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే-టె-÷-మంట్లు- రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## రాధాకృష్ణను బలపరచండి

తెలిపారు.పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీయే ఎంపీలకు మోదీ పరిచయం చేశారు. అనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రులు సన్మానించారు.

## 2040లోపు మరింత మంది వ్యోమగాములను తయారుచేసుకోవాలి

**శుభాంశు శుక్లా అనుభవం.. గగన్‌యాన్‌కు అవసరం: ప్రధాని మోదీ**

**జంబో రాకెట్ నిర్మిస్తున్నాం.. దాని ఎత్తు 40 అంతస్తులంత ఉంటుంది : ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ ప్రాజెక్టుకు భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష అనుభవాలు చాలా అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2040లోపు మనం మరో 40 నుంచి 50 మంది వ్యోమగాములను తయారుచేసుకోవాల్సిన అవసరముందని తెలిపారు. భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ ప్రాజెక్టుపై ప్రపంచం మొత్తం ఆసక్తి కనబరుస్తోందని.. ఇందులో భాగం కావడానికి అనేకమంది శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారని శుక్లా ప్రధానికి తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీతో జరిగిన భేటీకి సంబంధించి మంగళవారం శుక్లా సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ప్రధాని మాట్లాడుతూ.. గగన్‌యాన్ ప్రాజెక్టుకు శుంభాంశు అంతరిక్ష యాత్రతో తొలి అడుగు పడిందన్నారు.భారత్ చేపడుతున్న అంతరిక్ష సంస్కరణలకు, ఆశయాలకు సహాయకారిగా ఉంటుందని మోదీ శుక్లాతో అన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో గగన్‌యాన్ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఇందులో భాగంగా అంతరిక్షం నుంచి తాను తీసిన కొన్ని చిత్రాలను భేటీ సమయంలో శుక్లా ప్రధానికి ట్యాబ్లెట్ కంప్యూటర్‌లో చూపిస్తూ వాటి గురించి వివరించారు. అంతరిక్ష అనుభవాలు, శాస్త్ర-సాంకేతిక రంగ పురోగతి, గగన్‌యాన్ మిషన్ వంటివాటిపై చర్చించారు.

జంబో రాకెట్ నిర్మిస్తున్నాం : ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

**గవర్నర్ బిల్లులకు సుప్రీం గడువు నిర్దేశం..**

## అభిప్రాయమే వెల్లడిస్తాం.. తీర్పు కాదు

**- సీజేఐ బీఆర్ గవాయ్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తమిళనాడు కేసుపై తమ బెంచ్ అభిప్రాయం వెల్లడిస్తుందే కానీ.. తీర్పు ఇవ్వదని సుప్రీంకోర్టు సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తేల్చాలని కోర్టులు నిర్దేశించవచ్చా అన్న అంశంపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది.తొలుత ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టడంపై ఉన్న అర్హతలను వింటామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బీఆర్ గవాయ్ వెల్లడించారు. దీనిపై సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంలో చాలా విషయాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను చూడాలని పేర్కొన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో 'వీలైనంత త్వరగా' అన్న పదం వల్ల జాప్యం చోటుచేసుకొందన్నారు. తమిళనాడు కేసు వల్ల ఇప్పుడు గడువు విధించారని వెల్లడించారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. స్వయంగా రాష్ట్రపతి దీనిపై రిఫరెన్స్ అడిగారు. దీనిలో మీకున్న సమస్య ఏమిటని ఆయన ప్రశ్నించారు. మరోవైపు అటార్నీ జనరల్ వెంకటరమణి స్పందిస్తూ తామూ రాజ్యాంగ ధర్మాసనం పరిశీలన కోరుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు కూడా విన్న సీజేఐ గవాయ్ స్పందిస్తూ తాము కేవలం అభిప్రాయాలు మాత్రమే చెబుతామని.. తమిళనాడు కేసుపై తీర్పు మాత్రం ఇవ్వమని పేర్కొన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ కూడా తమ బెంచ్ కేవలం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని.. అది తమిళనాడు కేసు జడ్జిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.అయితే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు.




**అస్త్రం**

# రాజ్యాంగ పరిరక్షణకు ఇండియా కూటమి

రకాల కేసులను నిర్వహించారు. 1988 ఆగస్టు 8 నుంచి 1990 జనవరి 8 వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రెవెన్యూ విభాగంలో గవర్నమెంట్ ప్లీడర్‌గా సేవలందించారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వానికి అదనపు స్టాండిరగ్ కౌన్సెల్‌గా కొంతకాలం పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి లీగల్ అడ్వైజర్‌గా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 1993లో ఎన్నికైన ఆయన, 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎదిగారు. 2011 జుల్కె 8న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన ఆయన, గోవా రాష్ట్రానికి మొదటి లోకాయుక్తగా కూడా సేవలందించారు. రాజ్యాంగ, క్రిమినల్, టాక్సేషన్, సర్వీస్ లా, మానవ హక్కుల రంగాల్లో ఆయన ఇచ్చిన తీర్పులు గణనీయమైనవి. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ జస్టిస్ సుదర్శన్ రెడ్డి కీలక భూమిక వహించారు.

**వ్యూహాత్మక, భావజాల రాజకీయ ఎత్తుగడ**

ఎన్డీయే కూటమి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించగా.. ఇండియా కూటమి అభ్యర్థి ఎవరనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో న్యాయరంగంలో విశేష అనుభవం కలిగిన సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసి ఇండియా కూటమి బలాన్ని చాటుకోవాలని భావించింది. న్యాయ రంగంలో అనుభవం, తెలంగాణ నేపథ్యం, సామాజిక న్యాయం పట్ల జస్టిస్ రెడ్డి చూపిన నిబద్ధత ఈ ఎంపికకు బలమైన కారణం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కుల గణన సర్వే వంటి సామాజిక న్యాయ కార్యక్రమాలకు జస్టిస్ రెడ్డి నాయకత్వం వహించారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు, తర్వాత రాష్ట్ర రాజకీయ, న్యాయరంగాల్లో కీలక పాత్ర పోషించారు. ఇటీవల జరిగిన కులగణన సర్వేలో ఆయన నేతృత్వంలోని స్వతంత్ర నిపుణుల బృందం పనితీరు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను సిఫారసు చేసింది. ఈ సామాజిక న్యాయ కార్యక్రమంలో ఆయన పాత్ర ఇండియా కూటమి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు దారిచూపింది. ఇండియా కూటమి తమ వైఖరిని, భావజాలాన్ని, సామాజిక న్యాయం పట్ల నిబద్ధతను దేశవ్యాప్తంగా చాటాలని భావిస్తోంది.

## ఆత్మప్రభోదానుసారం ఓటు వేయండి

మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

పెరుగుతున్న నీటి ప్రవహాల ఉధృతి నేపద్యంలో మంగళవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సీలు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు సి.ఇ లు ఎస్.ఇ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ లో నీటి ప్రవాహాలు గణనీయమైన స్థాయికి చేరుకున్నాయని,జూరాలలో 2.18 లక్షల క్యూసెక్కులు,నాగార్జున సాగర్ లో ఔట్ ఫ్లో 3.95 లక్షల క్యూసెక్కులుగా నమోదు అయిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టులో కిందటేడాది ఇదే రోజుకు 192.97 టి.యం.సీలు ఉండగా ఈ సంవత్సరం ఇదే రోజుకు 198.81 టి.యం.సి ల నీరు చేరిందన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టులోనూ 312.05 టి.యం.సి ల నీటి సామర్థ్యనికి గాను ఇప్పటికే 297.15 టి.యం.సీల నీటి నిల్వలు చేరుకున్నాయన్నారు.మరోవైపు తాజా వర్షాలకు గోదావరి బేసిన్ లో కుడా భారీగా నీటి ప్రవహాలు నమోదు అయినట్లు ఆయన వివరించారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 90.30 టి.యం.సి నీటి సామర్థ్యానికి గాను 73.37 టి.యం.సి ల నీరు చేరిందని అదే విదంగా సింగూర్ ప్రాజెక్టులోనూ 19.48 టి.యం.సి ల నీటితో నిండిదన్నారు.గత సంవత్సరంతో పోల్చి చూస్తే 14.91 టి.యం.సి ల నీరు పెరిగిందన్నారు. ఇదే వరద ప్రవాహాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ ట్యాన్క్ లలో సమృద్ధిగా నీరు వచ్చి చేరుతుందన్నారు.మొత్తం రాష్ట్రంలో 34,740 ట్యాన్క్ లు ఉండగా 12,023 ట్యాన్క్ లు ఇప్పటికే పూర్తి స్థాయిలో నిండగా 9,100 ట్యాన్క్ లలో 75 నుండి 100 శాతానికి నీరు చేరుకుందన్నారు .సాగునీటి కి సమృద్ధిగా నీరు అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటి నిర్వహణ చేపడుతున్నామన్నారు.

## తక్షణమే యూరియా కోటా విడుదల చేయండి

**తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు ● కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వినతి**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం కోరారు.




## బిహార్‌లో ఎస్ఐఆర్.. ఓ కీలక సంస్కరణ

**ఎన్నికల వ్యవస్థ బలోపేతానికి ఆర్నెళ్లలో 28 రకాల చర్యలు తీసుకున్నాం: ఈసీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఓట్ల చోరీ వంటి ఆరోపణలతో ఎన్నికల సంఘాన్ని ప్రతిపక్షాలు లక్ష్యంగా చేసుకున్నాయి. బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణపైనా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ పరిణామాల నడుమే ఈసీ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రక్రియను మరింత మెరుగుపర్చడం, క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా గత ఆరు నెలల్లో 28 రకాల చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. మరణాల నమోదు డేటాను అనుసంధానించడం ద్వారా క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులకు మృతి చెందిన ఓటర్ల గురించి సకాలంలో సమాచారం అందుతుందని తెలిపింది. ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి.. భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులుబీ ఎన్నికల వ్యవస్థ బలోపేతం, ప్రక్షాళనబీ సాంకేతికత వినియోగం పెంపుబీ ఓటర్ల జాబితాలను సరిచేయడంబీ ఓటింగ్ ప్రక్రియను సులభతరం చేయడంబీ ఈసీ సామర్థ్యాలను పెంపొదించడం వంటి విభాగాల్లో చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కీలక సంస్కరణగా పేర్కొంది. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లు లేకుండా చూసుకోవడమే ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని చెప్పింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం ఇటీవల ఖండించిన విషయం తెలిసిందే. తమకు ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్రవేసే ఎత్తులను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు.

## ఆగని ప్రమాదాలు.. పోతున్న ప్రాణాలు

షాక్ ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో విగ్రహాలను తరలించే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు.అయితే విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో చనిపోయినట్లు ఆనవాళ్లు లేవని ఎస్ఈ శ్రీరామ్‌మోహన్ తెలిపారు. బండ్లగూడలోని సంఘటన స్థలిని ఆయన పరిశీలించారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో ఇద్దరు చనిపోయినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. ట్రాలీపై ఉన్న వ్యక్తులు కిందపడి తీవ్రగాయాలై ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# త్వరలో పుతిన్ ,జెలెన్‌స్కీ సమావేశమవుతారు

ఫ్రెడిరిక్ మెర్జ్, యూరోపియన్ కమిషన్ ఉర్సులా వాండెర్‌లెయన్, నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో జరిగిన చర్చలు అద్భుతంగా ముగిశాయి. వాషింగ్టన్ సమన్వయంతో యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు అందించాలనే దానిపైనే చర్చలు ప్రధానంగా సాగాయి.రష్యా, ఉక్రెయిన్‌లతో శాంతి నెలకొనబోతుందనే విషయంపై నేతలందరూ సంతోషం వ్యక్తం చేశారు. చర్చల ముగింపులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో నేను ఫోన్ కాల్‌లో మాట్లాడాను. జెలెన్‌స్కీ, పుతిన్ మధ్య భేటీ నిర్వహించేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. వీరి భేటీ ఎక్కడ జరగాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. వీరి సమావేశం ముగిసిన తర్వాత వారితో కలిసి నేను భేటీ అవుతాను. సుమారు నాలుగేళ్ల యుద్ధం ముగించేందుకు ఇదొక మంచి ముందడుగు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ సమన్వయంతో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సమావేశం జరగనుంది" అని ట్రంప్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.అయితే భేటీ ఎప్పుడు.. ఎక్కడ నిర్వహిస్తారనేదానిపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు.. వైట్‌హౌజ్‌లో ట్రంప్-జెలెన్‌స్కీ, ఈయూ నేతల భేటీపై రష్యా ఇంకా స్పందించాల్సి ఉంది.అంతకు ముందు.. భేటీ ముగిశాక ట్రంప్‌తో జరిగిన చర్చలపై జెలెన్‌స్కీ సంతోషం వ్యక్తం చేశారు. చాలా నిర్మాణాత్మకంగా భేటీ జరిగిందని.. భద్రతా హామీలతో సహా పలు సున్నిత విషయాలపై మాట్లాడినట్లు తెలిపారు. త్రైపాక్షిక భేటీకి తాము సిద్ధమేనంటూ పేర్కొన్నారాయన. అదే సమయంలో జెలెన్‌స్కీతో పాటు వచ్చిన యూరోపియన్ నేతలు ట్రంప్‌తో చాలా కీలక విషయాలపై చర్చించారు. ఎవరేమన్నారంటే..

రష్యా, ఉక్రెయిన్, అమెరికా మధ్య త్రైపాక్షిక సమావేశం, సెక్యూరిటీ గ్యారంటీలు చరిత్రలో నిలిచిపోయే కీలక ముందడుగుగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అభివర్ణించారు.రష్యాతో సమావేశానికి ముందే కాల్పుల విరమణ జరగాలని జర్మన్ ఛాన్స్‌లర్ ఫ్రెడరిక్ మెర్జ్ పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పునేందుకు రష్యాపై ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. ట్రంప్ త్రైపాక్షిక సమావేశంపై చర్చించారని, అయితే దీన్ని విస్తృతం చేసి యురోపియన్ నేతను ఆ భేటీకి అనుమతించాలని ప్రతిపాదించారు. ఇది యూరప్ మొత్తానికి సంబంధించిన విస్తృత భద్రతా హామీలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుందన్నారు.ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ ఈ వివాదం మళ్లీ తలెత్తకుండా ఎలా నిర్ధారించుకోవాలని ప్రశ్నించారు. శాంతి ఒప్పందానికి ఇది ముందస్తు షరతు అని పేర్కొన్నారు.ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసే దాడులను అడ్డుకోవాలని అందుకు మిత్రపక్షాలు కలిసిరావాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె పేర్కొన్నారు.ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఇదివరకే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఇరు దేశాల నేతల ప్రకటనలతో.. ఆ చర్చల్లో అంతగా పురోగతి కనిపించలేదన్న విమర్శ వినిపించింది. పైగా అలస్కా భేటీలో పుతిన్ పెట్టిన భూభాగాల మార్పిడి షరతును జెలెన్‌స్కీ వ్యతిరేకించడంతో.. వైట్‌హౌజ్ చర్చలూ విఫలం కావొచ్చని అంతా భావించారు. అదే సమయంలో.. ఈ ఏడాదిలోనే వైట్‌హౌజ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి చేదు అనుభవం ఎదురైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌లు జెలెన్‌స్కీ విరుచుకుపడ్డారు. ఈ తరుణంలో అంచనాలకు భిన్నంగా తాజా భేటీ ప్రశాంత వాతావరణంలో.. అదీ యూరోపియన్ నేతల సమక్షంలో జరగడం గమనార్హం

## భారత్‌కు ఎరువుల సరఫరాకు చైనా ఓకే

భూ ఖనిజాలు, టన్నెల్ బోరింగ్ యంత్రాలు (టీబీఎం) సరఫరాను తిరిగి ప్రారంభిస్తుందని హామీ ఇచ్చారు.గత నెలలో జైశంకర్ తన చైనా పర్యటనలో.. యూరియా, అరుదైన భూ ఖనిజాలు, టీబీఎం సరఫరాల అంశాన్ని చైనా మంత్రి వాంగ్ యి దగ్గర ప్రస్తావించారు. దీనికి ఇప్పుడు చైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. కాగా తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విదేశాంగ మంత్రి జైశంకర్ చైనా ప్రతినిధి ఎదుట స్పష్టం చేశారు.చైనా ఏడాదిగా భారత దిగుమతులపై బ్రేక్ వేసింది. అయితే ఇప్పుడు తాజాగా చైనా తమ దేశపు ఎరువులు, టీబీఎం, అరుదైన భూ ఖనిజాలను సరఫరా చేయడానికి అంగీకరించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయడానికి ఉదాహరణగా నిలిచింది. ఇకపై చైనా దాదాపు 30 శాతం ఎరువులను భారతదేశానికి సరఫరా చేయనుంది. అలాగే అరుదైన భూ ఖనిజాలను పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి టన్నెల్ బోరింగ్ యంత్రాలను సరఫరా చేయనుంది.జైశంకర్-వాంగ్ సమావేశంలో సరిహద్దులకు సంబంధించిన చర్చలేవీ జరగలేదు. దీనిపై ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ చర్చించనున్నారని సమాచారం. వీరి భేటీ ప్రధానంగా 3488 కి.మీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)పై బలగాల తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టనుంది. లడఖ్‌లో సరిహద్దు ఘర్షణ,పెట్రోలింగ్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత్- చైనా సైన్య బలగాలు ఇప్పటికీ సరిహద్దుల్లో మోహరించి ఉన్నాయి. కాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలో చైనాలో పర్యటించనున్నట్లు జాతీయ భద్రతా సలహా



దారు అజిత్ డోభాల్ వెల్లడించారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ సందర్భంగా డోభాల్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారని చెప్పారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో 24వ ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు దిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా అజిత్ డోభాల్ మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది నెలల్లో సరిహద్దులో పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. తాజా ద్వైపాక్షిక చర్చలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న ఆయన.. ఇరు దేశాధినేతలు కజాన్‌లో భేటీ కావడం ఉద్రిక్తతలను తగ్గించిందన్నారు. చైనాలో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అధికారికంగా ప్రకటించారు. వాంగ్ యీ మాట్లాడుతూ.."కొన్ని ఏళ్లుగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మన ప్రయోజనాలకు అనుగుణంగా లేవు. మోదీ, జిన్‌పింగ్‌లు కజాన్‌లో భేటీ కావడం, ఆ తర్వాత సరిహద్దులోనూ పరిస్థితులు స్థిరంగా ఉండటం సంతోషకరమైన విషయం. ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ రాకను స్వాగతిస్తున్నాం.

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

**లండన్,ఆగస్ట్19(జనంసాక్షి):**బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది.



# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**




**నిర్మల్ బ్యూరో, ఆగస్టు19 (జనంసాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలూ చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- వకారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**వికారాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

**రూ.2,840 కోట్ల నిర్భయ నిధితో ప్రత్యేక సౌకర్యాల కల్పన**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుసహా 8 నగరాల్లో సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద మహిళల భద్రత కోసం పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఆయా రాష్ట్రాల్లో 33 వేల సీసీటీవీల ఏర్పాటుతోపాటు పింక్ టాయిలెట్లు, మహిళా పెట్రోల్ యూనిట్లు, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం నిర్భయ నిధి కింద రూ.2,840 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి నాటికి ఆయా సౌకర్యాలన్నింటినీ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో మహిళా భద్రతా విభాగం అధికారులతో సమావేశమయ్యారు. క్రిమినల్ న్యాయవ్యవస్థలోని అన్ని ప్రధాన విభాగాలను (పోలీస్, జైలు, ఫోరెన్సిక్, ప్రాసిక్యూషన్, కోర్టులు) ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి సమగ్ర సమాచార మార్పిడి జరగడానికి రూపొందించిన సమగ్ర వ్యవస్థ ఇంటర్–ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0 తోపాటు, ఫోరెన్సిక్ సామర్థ్యాల ఆధునీకీకరణ, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్ హాన్స్‌మెంట్ స్కీమ్, జైళ్ల ఆధునికీకరణ, సేఫ్ సిటీ ప్రాజెక్టులు, "మహిళల భద్రత" కింద అంబ్రెల్లా స్కీమ్, మహిళా సహాయక డెస్క్‌లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ వ్యవస్థల పనీతీరు, కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళల భద్రత, సురక్షిత వాతావరణం కోసం అమలు చేస్తున్న పథకాలను, రూపొందించిన ప్రణాళికలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మహిళా భద్రత చర్యల్లో భాగంగా మెట్రో నగరాల్లో సీసీ టీవీలు, పింక్ టాయిలెట్లు, కౌన్సెలింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ లను ఏర్పాటు చేయడంతోపాటు ఏఐ, వాట్సాప్, చాటా బాట్ మొదలైన మల్టీ చానెల్ సపోర్టు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా జాతీయ అత్యవసర నంబర్ – "112" ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జైలు సంస్కరణల్లో భాగంగా హై సెక్యూరిటీ జైళ్ల నిర్మాణంతోపాటు పేద ఖైదీలకు సహాయ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. హై–సెక్యూరిటీ జైళ్ల నిర్మాణం కసం కేంద్రం రూ.950 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. సీసీటీవీలు, జామర్లు, స్కానర్లు వంటి అధునాతన సాంకేతికత సౌకర్యాలను ఆయా జైళ్లకు కల్పించడంతోపాటు పేద ఖైదీల సంక్షేమ పథకం కింద ఏటా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు..

# సీఎం ప్రజావాణిలో 386 దరఖాస్తులు

**దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 386 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 76, రెవెన్యూ శాఖకు సంబంధించి 35, ప్రవాసి ప్రజావాణికి 02, విద్యుత్ శాఖకు 29, ఇందిరమ్మ ఇండ్ల కోసం 169 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 75 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**పాలకుర్తి, ఆగస్టు 19(జనంసాక్షి)** అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన ఘటన జనగాం జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్నగూడెం శివారు కంబాలకుంట తండాలో జరిగింది. ఎస్సై యాకూబ్ హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం.. కంబాలకుంట తండాకు చెందిన బానోతు బీక్యా (57) రైతు తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో ఎకరం, పత్తి, మరో ఎకరంలో మిర్చి పంట సాగు చేశాడు. మిర్చి పంటకు దిగుబడి రాక పోవడంతో తెచ్చిన రూ. 4 లక్షలు అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అప్పులు ఎలా తీర్చాలంటూ కుటుంబంలో చిన్న చిన్న ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బీక్యా ఈ నెల 13న వ్యవసాయ క్షేత్రంలో పురుగుల మందు తాగగా ఇది గమనించిన కుటుంబ సభ్యులు తొర్రూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి. మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పుట్టినరోజు కానుకగా యూరియా బస్తా



**జగిత్యాల (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన ముక్కెర మధు అనే యువ రైతు పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి నిర్వహించారు. పుట్టినరోజు కానుకగా మధుకు తోటి మిత్రులు యూరియా బస్తాను బహుమతిగా అందించారు. యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, అందుకోసమే యూరియా బస్తాను పుట్టినరోజు కానుకగా అందించినట్లు యువకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని యువకులు మంచాల మహేష్, మామిడిపల్లి శివ, మంచాల శేఖర్, ఆసరి సంజీవ్, వంగ మనోజ్, ఆవుల మహిపాల్ కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నేడు విద్యాసంస్థలకు సెలవు


**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ రూరల్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.విద్యార్థుల రవాణా,ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు,ప్రాజెక్టులు నిండిపోవడం,లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

# మూత్ర విసర్జన చేస్తూ మృత్యు ఒడిలోకి..

**విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి**



**సూర్యాపేట (జనంసాక్షి) :** వర్షాకాలంలో ఎక్కడంటే అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారా..? అయితే బీ కేర్‌ఫుల్. అజాగ్రత్తగా ఉన్నారంటే ప్రాణాలకే ప్రమాదం. ఎందుకంటే.. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేయడం ప్రమాదకరం. విద్యుత్ సరఫరా జరిగే ఏరియాల్లో మూత్ర విసర్జన చేయడమంటే ప్రాణాల మీదికి కొని తెచ్చుకున్నట్టే. ఇలా చేయడం వల్ల విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. దీనికి ఉదాహరణే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇవాళ చోటు చేసుకున్న ఘటన. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న వాణిజ్య భవన్ పక్కనే ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అయితే ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేస్తుండగా.. విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన స్థానికులు అక్కడికి చేరుకోగా, అప్పటికే అతను ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని పట్టణానికి చెందిన దంతాల చక్రాధర్ (50) గా గుర్తించారు.

# పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**కారేపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** అప్పుకు డబ్బులు తీసుకున్న వ్యక్తి తిరిగి చెల్లించకపోవడం పెద్ద మనుషుల్లో పెట్టినా సరైన న్యాయం జరగలేదని మనస్థాపంతో వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ ముందు చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన పాలెపు భద్రం అదే గ్రామానికి చెందిన ఉపేందర్‌కు రూ.5 లక్షలు అప్పు ఇచ్చాడు. తిరిగి చెల్లించమని కోరుతున్నా ఉపేందర్ పెడచెవిన పెడుతున్నాడు. ఈ విషయమై పెద్దమనుషుల ముందు పంచాయతీ పెట్టినా సరైన న్యాయం జరగలేదని భద్రం మనస్థాపం చెందాడు. మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో భద్రం బైక్‌పై కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి అక్కడే గడ్డి మందు తాగాడు. విషయాన్ని చూచిన పోలీసులు అతడిని కారేపల్లి పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఎస్ఐ బి.గోపి మాట్లాడుతూ భద్రం స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదన్నారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

**జయకృష్ణ భార్య పద్మజ మృతి**

**నివాళి అర్పించిన చంద్రబాబు తదితరులు**



**హైదరాబాద్, ఆగస్టు19 (జనంసాక్షి) :** నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు– ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు–. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం అని చంద్రబాబు తెలిపారు. మంత్రి నారాలోకేశ్, భువనేశ్వరి, బాలకృష్ణ ఇక కటుఉంబ సభ్యులంతా నివాళి అర్పించారు.

# కాళేశ్వర ఆలయ ఉద్యోగి బదిలీ

**కాళేశ్వరం , ఆగస్టు 20 (జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానానికి డిప్యూటేషన్ పై బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే గూడెం గుట్ట దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ కె.చంద్రశేఖర్ ను శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కు డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.అందులో భాగంగా మంగళవారం ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్ ని ఆలయ ఈఓ మహేష్ దేవాలయ విధుల నుండి రిలీవ్ చేయడం జరిగింది.

# మంగపేటలో 18.6 సెంటీమీటర్ల వర్షపాతం



**పలుచోట్ల నీట మునిగిన పంట చేలు**

**కల్వర్టులపై నుంచి పారుతున్న నీరు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా మంగపేటలో 18.6 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదయింది. ఏటూరునాగారం 16.1, వెంకటాపురం (ములుగు)లో 12.1 సెం.మీ., జైనథ్ (ఆదిలాబాద్)లో 11.6, మల్లూరు (ములుగు)లో 11.6 సెం.మీ., వాంకిడి (ఆసిఫాబాద్)లో 11.3, సాత్నాల (ఆదిలాబాద్)లో 11, ములుగు జిల్లా తాడ్వాయిలో 10.4, కన్నాయిగూడెంలో 10.2, ధర్మవరంలో 10.2, మేడారంలో 10.2, ఆదిలాబాద్ జిల్లా సిరికొండ 9.7, రాంనగర్ 8.9, గుడిహత్నూరులో 8.9, జంబుగ (ఆసిఫాబాద్)లో 8.6 సెం.మీ., సర్వాయిపేట (భూపాలపల్లి) 8, ధనోరా (ఆసిఫాబాద్) 7.5, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో 7.5, కెరమెరిలో 7.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 7.1, బిక్నూర్ (కామారెడ్డి) 6.8, వాజేడు (ములుగు) 6.7, ఉట్నూరు (ఆదిలాబాద్) 6.5, సిర్పూర్ (టి) (ఆసిఫాబాద్) 6.4, ఇచ్చోడ 6.3, మెదక్ జిల్లా కాగజ్‌మద్దూరులో 6.2 సెంటీ–మీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

# భూమి లేని గ్రామీణ పట్టణ పేదలకు- చేయూత ఎక్కడ!

రైతుల సాకుతో పేదలతో చెలగాటమా! భూమిలేని గ్రామీణ పట్టణ పేదలను పట్టించుకోవాల్సిన బాధ్యత లేదా!సిద్ధాంతాలు వేరైనా ప్రజల కోసమే పని చేస్తున్నామని ఒకరి కంటే మరొకరు ఎక్కువగా వాగ్దానాలు చేస్తూ రాయితీలు ప్రకటిస్తూ ప్రలోభా లను కల్పిస్తూ చేసిన పరిపాలనను గమనిస్తే భిన్నత్వంలో ఏక త్వం లాగా సిద్ధాంతాలు అయితే వేరు కావచ్చు కానీ పాలనలో మాత్రం తేడా లేదు. ప్రతి చోటా ఆగమయ్యేది మాత్రం పేద లు సామాన్యులే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచడంతో పాటు సంపదను సృష్టించడం తద్వారా సంపదను పంపిణీ చేయడం వంటి అంశాలను పూర్తిగా విస్మరించి "బంగారు తెలంగాణ" పేరుతో సెంటిమెంటును రగిలించి తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు కొనసాగిన విధానం మనందరికీ తెలిసిందే. పేదలు, కార్మికు లు, చేతివృత్తుల వాళ్ళు, భూమిలేని పేదలు, రైతులు, రైతు కూలీలు, వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు ఏనాడు కూడా ఏ ఒక్క పథకాన్ని ప్రకటించకుండా కేవలం రైతులు ఉన్నత వర్గాలకు మాత్రమే ప్రయోజనం జరిగిన విషయం ఆ తర్వాత క్రమంలో ఎదుర్కొంటున్నటువంటి విమర్శలు అందరికీ తెలుసు. 2016లో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కార్యక్రమా న్ని ప్రారంభించినప్పుడు పెట్టుబడి సాయంగా రైతులకు ఇచ్చేది రైతుబంధు అని ప్రకటించినప్పటికీ పెట్టుబడితో, సాగుతో సంబంధం లేకుండానే గుట్టలు చెట్లు రాళ్ల రప్పలు, మైనింగ్ భూములు, రోడ్ల కింద ఉన్న భూములు, వెంచర్లు ఎవరి పేరున ఉంటే వాళ్లకు ఆ నిధులను జమ చేసినది అంటే ఉన్నత వర్గాల వంత పాడినట్లే కదా! అంతేకాదు వందల ఎకరాలకు కూడా లక్షలాది రూపాయలను కట్టబెట్టి పేరుకు పేదవాడికి పెట్టుబడి సాయం అని ప్రకటిస్తే నమ్మేది ఎవరు? ఏడు సంవత్సరాలలో మొత్తం చెల్లి%శీ%చిన 70,000కోట్లలో సుమారు 28 వేల కోట్ల రూపాయలు అప్పనంగా అనవసరంగా కట్టబెట్టినట్లు మేధావులు సామాజికవేత్తలు ఆరోపణలు చేస్తూ ఉంటే ఏ ఒక్కనాడు కూడా సమాధానం ఇవ్వనటువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులు నిరుపేదలు పేదలు భూమిలేని కార్మికుల గురించి మాత్రం పట్టించుకోలేదు. "

ఎన్ని ఎకరాలు ఉన్నా కూడా రైతుబంధు ఇచ్చినప్పుడు భూమి లేనటువంటి అనేకమంది పేదలు ప్రభుత్వ పథకాలతో మాకు ఒరిగిందేమిటి భూమి లేకపోవడమే మేం చేసిన నేరమా? అని అక్కడక్కడ ప్రశ్నించిన ఫలితం శూన్యం. ఆ ప్రశ్నలు అరణ్య రోద నలుగానే మిగిలిపోయినావి. పైగా మూడు ఎకరాల భూమి, ముఖ్యమంత్రిని దళితున్నే చేస్తానని అనేక మాయ మాటలు చెప్పినప్పటికీ ప్రజల ఆశలు ఏటిలో పిసికిన చింతపండు అయిపోయినది.

ఇటీవల రైతుబంధు కు సంబంధించి కాంగ్రెస్ నాయకత్వంలో వచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వం చట్ట సభలో 2025 జనవరిలో రైతు బంధు బదులు రైతు భరోసా పేరును ప్రస్తావిస్తూ చర్చ చేసిన సందర్భంలో బి ఆర్ ఎస్ తన పాత వాదన మరువలేదు. బీజేపీ, మరికొన్ని పార్టీలు సాగు చేసిన భూములకే ఇవ్వాలని కోరినప్పటికీ ప్రభుత్వం మొండిగా సాగుకు యోగ్యమైన భూములు అన్నింటికీ ఎన్ని ఎకరాలు ఉన్నా ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం భూమి లేని వాళ్లను కౌలు రైతులను పేదలను అవమానించినట్లే! పైగా భూస్వాము ల పక్షాన నిలిచినట్లే కదా! అలాంటప్పుడు అంతరాలు అసమానతలు తగ్గేదెలా? గత ప్రభుత్వం మాది రి గనే ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రజా ప్రభుత్వం పేరుతో పరిపాలన కొనసాగిస్తున్నప్పుడు పేద వర్గాలకు లాభం జరగాలి కదా! ఆ పేదల గురించి పట్టించుకున్న పథకాలు ఏ ఒక్కటి కూడా లేకపోవడం, ప్రభుత్వము ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎప్పుడూ కూడా కేవలం రైతులకు సంబంధించి రైతు బంధు రుణమాఫీ రైతు బీమా వంటి మాటలు మాత్రమే ప్రశ్నించడం తప్ప పేదల గురించి ఆలోచించిన దాఖలా లేకపోవడం రెండు పార్టీలు ఒకటే అంటే సందేహం ఏంటి? ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేనటువంటి కార్మికుల కోసం మాత్రం 12000 రూపాయలను సంవత్సరానికి ఇవ్వడానికి ఒక పథకాన్ని ప్రవేశపెట్టడం గుడ్డిలో మెల్లగా కొంత ఆహ్వానించ తగినదే కానీ ఏడాదిలో కనీసం 20 రోజులైనా ఉపాధి హామీ పథకంలో పని చేయాలని షరతు పెట్టడం అంటే రెక్కడితే కాని డొక్కాడనటువంటి నిరుపేదలు అయినటువంటి కుటుంబ



సభ్యులు కూలి పని చేసుకుని బతుకుతుంటే ఉపాధి పథకం లో పని చేయకపోతే వాళ్ళు పేదలే కాదనడం వారికి రైతు ఆత్మీయ భరోసా వర్తించదని చెప్పడం పేదలను మరింత అవమానించడమే కాదు మోసగించడమే అవుతుంది. గత ప్రభుత్వం వృధా చేసిందని చట్టసభలో పెద్ద ఎత్తున చర్చించిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వ్యవసాయ యోగ్యమైన భూము లు అన్నింటికీ కూడా రైతు భరోసా చెల్లిస్తామంటే ప్రజలసొమ్ము కేవలం రైతు వర్గానికి ధారాధత్తం చేసే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది? పేద ప్రజలను వంచిస్తే ప్రజలు ప్రశ్నిస్తారని తెలుసుకుంటే మంచిది. ప్రజా క్షేత్రంలో ఈ అంశం పైన పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది రెండు అంశాల లోపల తమదైన శైలిలో నూతనత్వాన్ని ప్రతిపాదించి పేదవర్గాలకు ప్రయోజనం చేకూర్చాలని ఆశించాలి కానీ తిరిగి పాత ప్రభుత్వం పద్ధతిలోనే ఉన్నత వర్గాలకు భూస్వాములకు కడుపు నింపడం అంటే వాంతులు అయ్యే వాళ్లకు తిరిగి తిరిగి అన్నం పెట్టడమే అవుతుంది. పైగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, నిజమైన ప్రజా ప్రభుత్వమని నిబద్ధతను చాటుకోవాలంటే మిగులు భూములను గుర్తించి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయడం ద్వారా వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించాలి. మాటలకే పరిమితమైన బీఆర్ఎస్ తోని పోటీపడి మూడు ఎకరాల భూమి పేరుతో మోసగించిన అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రస్తుత ప్రభుత్వము పెద్ద ఎత్తున భూ పంపిణీకి శ్రీకారం చుట్టాలి. అప్పుడు మాత్రమే పేదలను కొంతవరకైనా పరిగణనలోకి తీసుకున్నట్లు లెక్క కనిపించడం లేదా గ్రామీణ పేదల తో పాటు పట్టణాలలో కూడా పేదలు నికృష్టమైన జీవితాలను అనుభవి స్తూ తమ పిల్లలను చదివించుకోలేక, చికిత్సలు చేయించు కోలేక మరి అప్పుల పాలవుతూ ఉంటే వీళ్లు రాష్ట్ర ప్రభుత్వం లో భాగం కాదా? ఇచ్చినటువంటి హామీల మేరకు 2500 రూపాయలు మహిళకు ఇస్తామని ఇచ్చిన మాటను నెరవేరుస్తే కొన్ని కుటుంబాలకు అయినా ప్రయోజనం చేకూరేది కదా? స్వచ్ఛందంగా ఉపాధి కల్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి పేదలకు రుణ సహాయాన్ని అందించి పెద్ద మొత్తంలో సబ్సిడీని ఇవ్వడం ద్వారా తమ కాళ్ళ పైన తాము నిలబడే విధంగా ప్రోత్సహించవలసినటువంటి ప్రభుత్వం ఆ వైపుగా నిధులను ఏమాత్రం కేటాయించకుండా ప్రజా ధనమంతా కేవలం రైతులకు మాత్రమే కేటాయిస్తూ రైతులే ప్రజలంటే సమాజం అంగీకరించదని తెలుసుకుంటే మంచిది. అన్ని వర్గాలను పట్టించుకోకుండా, సమతుల్యత చూపకుండా ప్రజాధనాన్ని కొద్దిమందికే కేటాయిస్తే పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వం అలాంటి వ్యతిరేకత వళ్ళనే కుప్పకూలిన విషయం తెలుసు. అలాంటి దుబారా, మోసం, నయవంచన పేద వర్గాలకు జరగకుండా చూడాల్సిన టువంటి బాధ్యత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉన్నది. ఆ వైపుగా దృష్టి సారించి పేద వర్గాలకు రైతులకు న్యాయం జరగాలంటే ఐదు నుండి పది ఎకరాల మధ్యన నిర్ణయించి ఎవరైతే పంట పండిస్తారో వాళ్లకు మాత్రమే గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అదనంగా చెల్లించడం ద్వారా ప్రయో జనం కల్పిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఇక భూమిలేని పేదలకు మాత్రం ఎలాంటి షరతు లేకుండా ఇచ్చిన హామీ మేరకు ఆత్మీయభరోసా చెల్లిస్తే పేదల కష్టాన్ని గౌరవించినట్లు, శ్రమ యొక్క ఔన్నత్యాన్ని గుర్తించినట్లు అవుతుంది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం



## అయ్యో నేను...

నన్ను మరిచిపోయారా...
అంతే లెండి.. ఏదైనా అంతే కదా
నేటి సమాజంలో...
అవసరం ఉన్నన్ని రోజులే
అవసరం తీరాక
అందరు మరిచిపోతారు.
ఒకప్పుడు నేను
మీ కబురులను.. మీ బంధువులకు
మీ యోగ క్షేమాలు.. మంచి చెడులను
మోసుకొని పోయిన తోకలేని
పిట్టనండి.ఇప్పుడు నేను ఎందుకు
గుర్తుంటా లెండి మీకు...
అందరు సెలఫోన్ మాయలో పడ్డారు
కదా. ఒకే ఉంటా మరి. మీరంతా
మరిచిపోయిన పోస్ట్ బాక్స్ నండి నేను

## స్వేచ్ఛా కాగితాలు



బ్రతుకునంతా బందీ చేసి
కలల కొలువుకై కష్టపడి
పరీక్షకు పయనమయితే
ముందు రోజే స్వేచ్ఛ పొంది
నిరుద్యోగిని నిండా ముంచిన
ప్రభుత్వోద్యోగ ప్రశ్నా కాగితాలు
ఆర్థిక అవకతవకల దోపిడీకి
అడుగడుగున స్వేచ్ఛనిచ్చి
అబద్ధాగ్ని ప్రమాదంలో
మిగలకుండా తగులబడిన
రక్షణలేని అధికారిక
అభివృద్ధిపనుల కాగితాలు
యువత చేతిలో ఇమడలేక
గ్రంథాలయ మందిరాల్లో
చెదల నోటికి విడువబడిన
స్వాతంత్ర్య సమర వీరుల
చెల్లని చరిత్రా కాగితాలు
బ్రతికున్నోడి సావు జేసి
ప్రజాస్వామ్య పరువు తీసి
అసమర్థులను గెలిపించే
దొంగ ఓటు కాగితాలు
డెబ్బైతొమ్మిది వసంతాల
స్వాతంత్ర్య భారతావని
సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని
సవాలంటూ సిగ్గులేక దేశమంతా
తిరుగుతున్నవే
ఈ స్వేచ్ఛా కాగితాలు.

నేపా. సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.8639442397.

## నివాళి



అనిశెట్టి
అనిజెట్టి
అక్షర పట్టి
జనాన్ని తట్టి
సాహిత్య
సాగరంలో
ఈత కొట్టి
కనుమరుగయ్యింది
నేడు అనిశెట్టి రజిత
రసమయ కవితా కూజిత

రేడియమ్
9291527757

## ఎన్నేళ్లైనా!

తెలియనివాళ్లకి
తెలియచెప్పాలి!
ఈ దేశం గురించి
చరిత్ర గురించి!
మనువాదులు సర్వ
నాశనంచేసారని!
మనుస్మృతి పరమ
దుర్మార్గ గ్రంథమని!
అందుకే అంబేద్కర్
దానిని తగలబెట్టాడు!
స్వార్ధానికి ఆ గ్రంథం
నిష్కృతిలేని ఆకృతి!
అజ్ఞానమే ఆనందమని
వాళ్లు భావించవచ్చు!
అజ్ఞానం ప్రజలది
ఆనందం మనువులది!
సత్యం చెప్పాలంటే
వీళ్లకు ప్రాణం పోతుంది!
అసత్యమేవీళ్లకు
ధన మాన ప్రాణాలు!
అజ్ఞానంతొలగి-విజ్ఞానం
పెరిగి-వైజ్ఞానిక లోకం



వెలుగుచూస్తుంది-ఇది
'గతితార్కిక 'సిద్ధాంతం!
వీళ్లు దీనిని నమ్మరు!
వీళ్లది'పరలోక'సిద్ధాంతం
జనానికిఅబద్ధాలుచెప్పి
నాశనం చేసేసారు!
ఇదే మనం చెప్పాలి
తెలియనివాళ్లకు ఈ
'నిజం'తెలియ చెప్పాలి!
ఎంతకాలమైనచెప్పాలి!
అసత్యాలే వాళ్లు-వేల
యేండ్లు చెప్పినప్పుడు
సత్యంచెప్పటానికిమన
కెన్నేళ్ళైనా పట్టనీయండి!



తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

## పసలేని మోదీ ఎర్రకోట
# సుదీర్ఘ ప్రసంగం



భారతీయ రాజకీయ వ్యవస్థలో గత దశాబ్దకాలంగా నరేంద్ర మోదీ నాయకత్వం ఒక బలమైన ఇమేజ్‌తో ముందుకు సాగింది.ప్రజలు నరేంద్ర మోదీకి నీరాజనం పట్టారు. ఆయన ప్రకటించిన జాతీయ వాదం, ఆర్థిక సంస్కరణలు, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలకు ప్రజల నుండి విశేష మద్దతు లభించింది. ఆయన ప్రభుత్వం " నల్లేరుపై బండి నడకలా" సాఫీగా సాగింది.

అయితే, 2025 నాటికి బీజేపీ ముఖ చిత్రం వన్నె తగ్గుతూ కనిపి స్తోంది. 11 సంవత్సరాల పాలన తర్వాత, మోదీ ప్రభుత్వం మొదటి సారిగా తీవ్రమైన నైతిక పతనం ప్రారంభమైంది.ప్రజలలో ఆయన పాలనపై నమ్మకం సడలింది. ఇది కేవలం రాజకీయ ప్రత్యర్థుల ఆరోపణలు మాత్రమే కాదుబీ ప్రజల మనసుల్లో పాతుకుపోతున్న అపనమ్మకం, ప్రభుత్వ సంస్థల విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తాయి. మరో వైపు అంతర్జాతీయ ఒత్తిళ్లు కలిసి ఒక పెను తుఫాను లాంటి సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి. ఈ సందర్భంలో, ప్రజాస్వామ్య రాజ్యాం గ వ్యవస్థలు, ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు, ఎంత బలహీనపడుతు న్నాయో విశ్లేషిద్దాం.

ప్రధాన సమస్యల్లో ఒకటి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చుట్టూ తిరుగుతున్న వివాదాలు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత, విపక్షాలు ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేస్తూ వచ్చాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కర్నాటకలోని మహదేవపుర నియోజకవర్గాన్ని ఒక కేస్ స్టడీ గా (ఉదాహరణగా) తీసుకుని, దాదాపు 30 లక్షల మంది ఓటర్లు అక్రమంగా చేర్చబడ్డా రని ఆధారాలతో సహా ప్రకటించారు. ఇది ఒక్క నియోజకవర్గంతోనే సరిపోలేదుబీ దేశవ్యాప్తంగా 30 నుంచి 50 లక్షల మంది ఓటర్లు ఇలాంటి మోసాలకు గురయ్యారని కాంగ్రెస్ అంచనా వేసి బల్ల గుద్ది చెపుతుంది. (ఈసీఐ) ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ, విపక్షాలు ఎన్నికల ముందు ఇలాంటి సమస్యలను ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నిస్తోంది. అయితే, (ఈసీఐ) లో కమిషనర్ల నియామక ప్రక్రియ మార్పు అందులోనూ ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, కేబినెట్ మంత్రిని చేర్చడం ఈ రాజ్యాంగ సంస్థ స్వతంత్రతను ప్రశ్నార్థకం చేసింది. ఫలితంగా, ఎన్నికల సంఘం విశ్వసనీయత సగానికి పైగా పడిపోయిందని విశ్లేషకులు అంటున్నారు.

బిహార్‌లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) (సర్) కార్యక్రమం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసింది. (ఈఎస్ఐ) డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించింది. ఇందులో చాలామంది మైనారిటీలు అలాగే విపక్ష మద్దతుదారులు ఉన్నారని ఆరోపణలు వచ్చాయి. సుప్రీంకోర్టు ఈ తొలగింపులకు కారణాలు పబ్లిష్ చేయాలని ఆదేశించింది, కానీ ఎన్నికల సంఘం ప్రతిస్పందన చాలా బలహీనంగా, పేలవంగా ఉంది." రిపోర్టర్స్ కలెక్టివ్" వంటి సంస్థలు 80,000 మంది ఓటర్లను తప్పుడు అడ్రస్‌లపై చేర్చారని బయటపెట్టాయి. ఇది బిహార్ ఎన్నికలకు ముందు వచ్చిన సమస్య కావడంతో, రాహుల్ గాంధీ 'ఓట్ అధికార్ యాత్ర' ప్రారంభించారు, దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. ఈ పరిణామాలు కేవలం ఎన్నికల సంఘాన్ని మాత్రమే కాకుండా, ప్రభుత్వాన్ని కూడా సమర్థించు కోవాల్సిన స్థితికి తెచ్చాయి.

మరోవైపు, అంతర్జాతీయ ఒత్తిళ్లు మోదీ ప్రభుత్వ జాతీయవాద ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నాయి. పుల్వామా ఘటన తర్వాత బాలాకోట్ దాడులు మోదీకి బలమైన మద్దతును తెచ్చిపెట్టాయి, కానీ 'ఆపరేషన్ సిందూర్' ముగింపు విషయం వివాదాస్పదమైంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ఒత్తిడి వల్లే ఈ ఆపరేషన్ నిలిచిపోయిందని పదేపదే చెప్పడం, పాకిస్థాన్‌తో సంబంధాల్లో అమెరికా మద్దతును సూచిస్తున్న సంకేతాలు మోదీ విశ్వసనీయతను ప్రశ్నించాయి. టారిఫ్ యుద్ధాల్లో అమెరికా భారత్‌పై ఒత్తిడి తెచ్చినా, ప్రభుత్వం దీటుగా స్పందించలేదు. చైనా చొరబాట్లపై కూడా మౌనం వహించడం జాతీయవాద ఫ్రంట్‌లో బలహీనతను సూచిస్తోంది. ఆగస్టు 15, 2025 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మోదీ పాకిస్థాన్‌పై హెచ్చరికలు జారీ చేశారు కానీ, అమెరికా ఒత్తిళ్లను కానీ చైనాతో సమస్యలను కానీ కనీసంగా కూడా ప్రస్తావించలేదు. బదులుగా, సింధు నది జలాలు, చొరబాటుదారుల తొలగింపు వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ఇది ప్రభుత్వం బలహీన స్థితిలో ఉందని రాహుల్ గాంధీ వంటి విపక్ష నేతలు విమర్శిస్తున్నారు

మీడియా అలాగే న్యాయ వ్యవస్థలపై ప్రభుత్వ ప్రభావం కూడా ఈ సంకటానికి కారణం. 2014 నుంచి ప్రధాన మీడియాను 'ప్రక్షాళన' చేసే పేరుతో "నయానో భయానో" వశపరచుకునే ప్రయత్నాలు, సోషల్ మీడియాను ఉపయోగించి మతోన్మాద ప్రచారం చేయడం గతంలో బీజేపీకి సత్ఫలితాలు ఇచ్చాయి. కానీ ఇప్పుడు, రాహుల్ ప్రెస్ మీట్‌కు తక్కువ కవరేజ్ ఇవ్వడం వంటివి మీడియా పక్షపాతాన్ని బట్టబయలు చేస్తున్నాయి.ఇప్పుడు స్వతంత్ర న్యాయవ్యవస్థలో కూడా మార్పులు ,చేర్పులు కన్పిస్తున్నాయి. పదవీ విరమణ తర్వాత కొంత మంది న్యాయమూర్తులకు పునరావాసాలు లభించాయి. కీలక కేసులు కొందరికి ఇవ్వకపోవడం ... న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కొంత మేరకు దెబ్బతీశాయి. ప్రజల్లో ఉన్న భయం మరియు ఒత్తిడి ఈ సంస్థలను ప్రభావితం చేస్తున్నాయి.

ఆగస్టు 15 ప్రసంగంలో మోదీ మొదటిసారిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను ఎర్రకోటపై నుంచి ప్రశంసించడం గమనార్హం. ఆరెస్సెస్ ను 'ప్రపంచంలోనే అతిపెద్ద (ఎన్జీవో)' గా ప్రకటించటం, ఆరెస్సెస్ 100 సంవత్సరాల సేవను పలుమార్లు కొనియాడారు. ఇది మోదీ ఆర్ఎస్ఎస్ ప్రచారక్ నేపథ్యంలో అర్థవంతమే, కానీ ఈ సంక్షోభ సమయంలో సంఘ్ మద్దతు కోరుతున్నారా అన్న సందేహాలు అశేష ప్రజానికానికీ కలిగించాయి. విపక్షాలు దీనిని స్వాతంత్ర్య సమరంపై అవమాన కరమైన వ్యాఖ్యలుగా చూస్తున్నాయి. సంఘ్ పరివార్ మార్పులు కోరుతున్నట్టు కథనాలు వచ్చాయి. మరోవైపు విపక్షాల్లో ఐక్యత పెరుగుతోంది

చివరిగా, ఈ సంక్షోభం ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నిస్తోంది. ప్రభుత్వం ఈ అపనమ్మకాన్ని సరిచేయకపోతే, మరింత నిరంకుశ చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఆమోదనీయత లోపం వ్యవస్థను ఎప్పుడైనా కుప్పకూల్చవచ్చు. ఇది మోదీ ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా భావించాలి. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను పరిరక్షించాలి. రాజ్యాంగ చట్టాలను,వాటి స్ఫూర్తిని కాపాడాలి. లేకపోతే, రాజకీయ అస్థిరత అనివార్యం అవుతుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

బిఎస్ రాములు

# ఉద్యోగం, ఉద్యమం, రచనా జీవితం

**(బిఎస్ రాములు 75 - అమృతోత్సవం)**



హస్టల్ వార్డెన్ ఉద్యోగం వచ్చింది. బిఓఎల్ అర్హతతో ఆశించిన తెలుగు పండిట్ ఉద్యోగం రాలేదు. వచ్చిన ఉద్యోగంపై ఓచోట ప్రస్తావిస్తూ 'పని గంటల నియమం లేని, శని, ఆదివారాల్లో సెలవులు లేని, పండుగలకు కూడా ఇంట్లో ఉండలేని, ఎవరు తెలియని ఊర్లో ఉద్యోగం వచ్చింది' అని కాస్తా నిరాశను వ్యక్తం చేశారు. బోధన వృత్తిపై ఆసక్తితో చేస్తున్న ఉద్యోగానికి జీతం రాని సెలవు పెట్టి 1979లో హన్మకొండలోని బిఎడ్ కాలేజీలో తెలుగు పండిట్ ట్రైనింగ్‌లో చేరారు. కుమార్‌పల్లిలో వరవర రావు ఇంటికెదురుగా ఇల్లు కిరాయి తీసుకొని మిత్రులతో కలిసి ఉండేవారు. అక్కడే సృజన మిత్రులైన బాలగోపాల్, ఎన్ వేణు గోపాల్, కె. రామ్మోహన్ రాజు, ఎన్ కె తదితరులు కలిసే వారు. వారితో కూడిన సాహితీ చర్చలతో విప్లవ ఆవశ్యకతపై, రచనలపై ఎంతో నేర్చుకున్నారు.

బిఎస్ రాములు ఉద్యమ, ఉద్యోగ జీవితాలను విడదీసి చూడలేము. ఉద్యోగం చేస్తూనే విప్లవ రచయితల సంఘం, పౌర హక్కుల సంఘం, ఆర్వైఎల్ నిర్మాణంలో తన సమయాన్ని కేటాయించారు. వీటితోపాటు ఉద్యోగ సంఘాలను కూడా నిర్మాణం చేశారు. 'సంఘమిత్ర' అనే పేరుతో పత్రిక నిర్వహించారు. హాస్టల్ వార్డెన్‌గా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 20 సూత్రాల పథకంకింద 25 మంది ఉండే హాస్టళ్లలో 100 సీట్లకు పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. సైకిల్‌మీద మానేరు డ్యామ్‌కి అటు ఇటు ఉన్న గ్రామాలన్నీ తిరిగి 100 మందిని చేర్పించారు. అలా సుమారు 40 గ్రామాలు తిరిగి పేదల జీవితాలను దగ్గరగా చూసే అవకాశం కలిగింది. దానివల్ల దళితవాడల్లోని జీవితాల గురించి తెలిసివచ్చింది. హాస్టల్ వార్డెన్ వృత్తిలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వాటిలో ఒకరు. ఎలగందులలో మొదలైన వార్డెన్ డ్యూటీ హుజురాబాద్, వేములవాడ, మల్యాల, సుల్తానాబాద్, జగిత్యాల, సిరిసిల్లలో కొనసాగి రాయికల్‌లో 31 జులై 2006లో ఉద్యోగ విరమణతో ముగిసింది. మధ్యలో ఐదేళ్లు రహస్య జీవితం తర్వాత 1990లో తనపైనున్న పోలీస్ కేసును కోర్టు కొట్టివేయడం జరిగింది. దాంతో పూర్తిస్థాయిలో ఉద్యోగంలోకి తిరిగి తీసుకున్నారు. ఆ తర్వాత ఆయనపై ఎలాంటి కేసు, విచారణ జరగలేదు. పిల్లలు పెద్దయ్యాక మకాం హైదరాబాద్‌కు మార్చి, 2003 నుండి దీర్ఘకాలపు సెలవు తీసుకొని పూర్తికాలం రచయితగా సామాజిక జీవితానికి కేటాయించారు.

### 4. రచయితగా జీవితం

బిఎస్ రాములుకు చిన్నప్పటినుండే సాహిత్యంపట్ల ఆసక్తి చిగురించింది. ఇంటి దగ్గరలోనే శాఖా గ్రంథాలయానికి రోజు వెళ్లి పత్రికలు, పుస్తకాలు చదవడం దినచర్యలో భాగమైంది. 9వ తరగతినుండి కథలు, పాటలు, పద్యాలు రాయడం మొదలుపెట్టారు. అధ్యాపకుల ప్రోత్సాహం కూడా లభించేది. దాంతో స్కూల్లో నిర్వహించే వ్యాసరచన పోటీల్లో, ఉపన్యాస పోటీల్లో పాల్గొనేవారు. ఎన్నోసార్లు బహుమతులు వచ్చాయి.

జగిత్యాలలో డిగ్రీ చదవకపోయినా దివాకర్ల వేంకటావధాని, విశ్వనాథ సత్యనారా యణ, సి. నారాయణరెడ్డి లాంటి సాహితీ ఉద్దండులు వచ్చినపుడు కాలేజీకి వెళ్ళి వారి ప్రసంగాలు వినేవారు. ఆ అనుభవంతో ధర్మపురిలో కవి సమ్మేళనాలు ఏర్పాటు చేసేవారు. ముత్యాల విశ్వనాథం, జయధీర్ తిరుమలరావు, మంచాల గంగాధర్, సంగనభట్ల నర్సయ్య మొదలు 25 మందిదాకా కవిసమ్మేళనంలో పాల్గొనేవారు. కార్తీక పౌర్ణమి గోదావరి తీరాన ఇసుక తిన్నెల్లో ఆటలు పాటలు ఉండేవి. నిరుద్యోగం, నిరాశలతో పాటు సాహితీ సాంస్కృతిక వేదికలిచ్చిన ఉత్సాహం తోడుగానే ఉండేవి. ఆ రోజుల్లో వచ్చే అన్ని పత్రికలతో పాటు యువ భారతి, ఎమెస్కో ప్రచురణలను తెప్పించుకొని చదివేవారు. న్యూస్ పేపర్ ఏజెంటు కావడంవల్ల నాలుగు పుస్తకాలు తెప్పిస్తే ఒక పుస్తకం కమిషన్‌గా మిగిలేది. అలా పుస్తక సేకరణతో ఇంట్లో పెద్ద గ్రంథాలయమే తయారైంది. అప్పటికే ఆరుద్ర 'సమగ్రాంధ్ర సాహిత్యం' లాంటి తెలుగు సాహిత్యంపై వచ్చిన ఎన్నో పుస్తకాలను చదివారు. సాహిత్యమంటే ఇదీ అదీ అని కాకుండా అన్ని పుస్తకాల పఠనం ఆయనను సకల అంశాలపై ప్రజ్ఞాశాలిగా తీర్చిదిద్దింది.

బిఎస్ రాములు 15వ ఏటనే అనగా 1964 నుండి రచనావ్యాసంగంలో అడుగు పెట్టారు. అనేక కవితలు, పాటలు బాల సాహిత్య గేయాలు, పత్రికలకు ఉత్తరాలు రాసేవారు. అవి పత్రికల్లో కొన్ని అచ్చు అయ్యేవి. స్కూల్ మ్యాగజైన్ 'స్రవంతి'లో 1966లో ప్రకృతి వర్ణన గురించిన పద్యాలు వచ్చాయి. 1968 జనవరిలో బాలమిత్రలో బిఎస్ రాములు తొలి కథ 'జగిత్యాల కథ' అనే పేరుతో వచ్చింది. అంతకు ముందే డిటెక్టివ్ నవలలు, కథలు చదువుతూ ఉండడంవల్ల రాయడం అలవాటయింది. ప్రత్యేకం గా యువతరాన్ని ప్రోత్సహించే వాతావరణం అప్పటికి పత్రికల్లో లేదు.

1979లో విరసంలో చేరాక కథలు రాసేవాళ్ళు తక్కువున్నారని తాను కథలు రాయాలనుకొని నిర్ణయించుకొని ఆ దిశగా తన కలం ప్రస్థానం సాగించారు. ఆనాటినుంచి పాటలు, వచన కవి త్వం రాయడం తగ్గింది. 1979నుండి ఆధునిక కథలు రాయడం మొదలైంది. బాలమిత్రలో కథ వచ్చిన తరువాత తొమ్మిదేళ్లకు 'ఇంటర్వ్యూ' అనే పేరుతో పత్రికల్లో కథ అచ్చయింది. అది 'బతుకు నేర్పిన పాఠం'గా సంపుటిలో వచ్చింది. ఈ కథను ప్రముఖ కథకుడు విహారి అత్యుత్తమ కథగా పేర్కొన్నారు. కాకతీయ కెనాల్ పనుల్లో చేయిస్తున్న వెట్టిచాకిరీ గురించి రాసిన 'తిరుగుబాటు కథ' సృజనలో వచ్చింది. అట్లా విప్లవ కథలు రాయడం మొదలయ్యింది.

1982లో 'బతుకుపోరు' నవల వెలువడింది. అదే బిఎస్ తొలి నవల. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని బీడీ కార్మికుల బతుకంతా ఒకటే. వారి జీవితాల్లోని వేదనలను, దోపిడీని ఉన్నదున్నట్లుగా, వారి భాషలోనే అద్భుతంగా చిత్రించిన నవల బతుకుపోరు. ఈ నవల ఆయనకి బాగా పేరు తెచ్చింది. ఈ నవలపై ఇప్పటికి రెండు ఎం ఫిల్‌లు, 40 దాకా వ్యాసాలు వచ్చాయి. నవలా సెమి నార్లలో ఇది బహు చర్చితమైంది. ఇప్పటికి అయిదు ముద్రణలు వెలువడ్డాయి. 2013లో 'చూపు' నవల, 2017లో 'జీవనయానం' నవల వెలువడ్డాయి. ఇప్పటికీ తాను 200దాకా కథలు రాశారు. అందుబాటులో ఉన్నవాటితో 15 కథల సంపుటా లు తెచ్చారు. వాటిలో 3 కథల సంపుటాలు ఇంగ్లీషులోకి అనువాదమయ్యా యి. 'బతుకుపోరు' నవల ఇంగ్లీషులో వచ్చింది.

ఇప్పటి వరకు బి ఎస్ రాములు రచనలు మొత్తం 120 పుస్తకాలుగా వెలువడ్డాయి. వాటిలో కథలు, నవలలు 21, తత్త్వ శాస్త్రానికి సంబంధించినవి 17, రాజకీయాలు, వ్యక్తిత్వ వికాసానికి చెందినవి 14, అలంకార శాస్త్రాలు, బీసీల గురించి రాసినవి 9, తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు, చరిత్ర, సంస్కృతికి, రాష్ట్ర సాధనకు సంబంధించి నవి 42 ఉన్నాయి. మూడు వందలకు పైగా పుస్తకాలకు పీఠికలు రాశారు. సాహిత్య చరిత్రను కొత్తమలుపుతో చూడాలని, తెలంగాణ దృష్టితో, బీసీ దృష్టితో, తెలంగాణ సాహిత్య చరిత్రను పునర్మూల్యాంకనం చేయాలనే కొత్త చూపుతో బిఎస్ రచనా వ్యాసంగం సాగుతోంది. అట్లాగే తెలంగాణ కథ, అస్తిత్వం గురించి సి. నారాయణ రెడ్డి కోరిక మేరకు 'తెలంగాణ కథల్లో, నవలల్లో తెలంగాణ అస్తిత్వం' అనే పుస్తకం రాశారు. ఆర్థిక విషయాలను దృష్టిలో పెట్టుకొని అర్థశాస్త్రంపై కూడా సులభగ్రాహ్యం గా ఒక పుస్తకం రాశారు. స్వీయచరిత్ర కూడా ఇప్పటి వరకు 5 భాగాలుగా రాశారు. 1986 దాకా స్వీయచరిత్ర రచన పూర్తయింది. ఇప్పటికి 1400 పేజీలు అయింది. సంపుటాలు వెలువడ్డాయి. 1986 నుండి మిగతా సంపుటాలు పుస్తకరూపంలో రావాల్సి ఉంది. ఉపన్యాసాలివ్వడం, సామాజిక ఉద్యమాలను నిర్వహణ చేయడం, విప్లవోద్యమంలో పాల్గొనడం, ఇలా బిఎస్ పుట్టి బుద్ధి ఎరిగినప్పటి నుండి సామాజిక కార్యకలాపాలతోనే సహవాసం చేశారు. శరత్‌బాబు, ఠాగూర్, మున్షీ ప్రేమ్‌చంద్.. వీళ్ళలాగా నిరంతరం రాయాలి అని సంకల్పం బి ఎస్ రాములును ఇన్ని రచనలు, ఇంత వైవిధ్యంగా రాసేందుకు పురికొల్పింది.

హెచ్ఎమ్ టివిలో ప్రసారమైన 'నూరేళ్ళ కథ' అనే శీర్షికను గొల్లపూడి మారుతీ రావుగారు నిర్వహించారు. అందులో బిఎస్ రాసిన 'బతుకు పయనం' కథ పరిచయమైంది. ఒక బట్టలు నేసే పద్మశాలీ సామాజిక వర్గం నుండి ఒక యువకుడు బిటెక్ చేసి, అమెరికాకు ఎట్లా పోగలిగాడో చెప్పే ఒక పరిణామాన్ని ఆవిష్కరించిన కథ అది. అత్యంత పేదరికంనుండి అత్యున్నత స్థాయి ఉద్యోగం చేసే విధంగా అతని బతుకు పయనం ఎట్లా సాగిందో వివరించే క్రమం అందులో ఉంది. ఆ కథలో

- బద్రి నర్సన్
ఫోన్: 9440128169

తరువాయి రేపటి సంచికలో

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

• ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం షాపూర్ నగర్ లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని మహారాజ గార్డెన్లో జరగనున్న రాష్ట్ర నాలుగవ మహాసభలకు దాదాపు 1000 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాల పనితీరుపై సమావేశంలో చర్చించి నిర్ణయాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాలు పాలకులకు అనుకూలంగా ఉన్నాయా వ్యతిరేకంగా ఉన్నాయా అనే విషయాలపై లోతైన చర్చను జరపనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ మండల రాష్ట్రస్థాయిలో సిపిఐ బలోపేతం కోసం తీసుకోవలసిన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించునున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అంటేనే ప్రజల దిశా దశను మార్చే శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంతరావు, కొత్తగూడెం కార్యదర్శి సాబీర్ పాషా, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి యూసుఫ్, కార్యనిర్వహణ అధ్యక్షులు కే ఏసురత్నం, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కోశాధికారి కే స్వామి, కార్యవర్గ సభ్యులు వి హరినాథరావు, సిపిఐ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే..

• బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు

**వికారాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** బిజెపి వికారాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం మంగళవారం నాడు తేజ ఫంక్షన్ హాలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు హాజరయ్యారు ముందుగా శివారెడ్డి పెట్టు అమ్మవారిని దర్శించుకొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ర్యాలీతో కార్యక్రమానికి వెళ్లారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారన్నారు, బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని, రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదన్నారు, మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారని, రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని. ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధమైందన్నారు. అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారన్నారు, కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6,000 మాత్రమే ఇచ్చారని ఇది రైతులను మోసం చేయడమేనని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ పూర్తిగా విఫలమైందన్నారు. వికారాబాద్ జిల్లాకు 14,000 ఇళ్లు మంజూరు అయినా, పనులు మొదలైనవి కేవలం 73 మాత్రమేనని సమాచారం ఉందని ఇళ్లు నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయించడం సరికాదని. అర్హులైన బీదలకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు,వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు సక్రమంగా పెన్షన్ ఇవ్వడంలో



కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ యోజన, ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.12 లక్షల కోట్లను కేటాయించింది కాబట్టి తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, మాధవరెడ్డి, శివరాజ్, రమేష్, వెన్న ఈశ్వరప్ప, వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, మిట్ట పరమేశ్వర్, బునేటి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య, కార్యదర్శి జుంటుపల్లి వెంకట్, కేపీ రాజు, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పెద్దింటి నవీన్, మీడియా కన్వీనర్ తడకల మోహన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, శివరాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• అత్యవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటికి రావద్దు
• వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి) :** జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమతంగా ఉండాలి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి, మంగళవారం కస్లాబాద్ చెరువు (నందివాగు ప్రాజెక్టు) వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, ఎస్పీ స్వయంగా చెరువు కట్టను, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్శనలో, ఎస్పీ అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.



అనవసర ప్రయాణాలు మానుకోండి: చెరువు పరిసర ప్రాంతాలకు అవసరం లేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు. అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం: చెరువులో నీటి మట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను, అలాగే వృద్ధులను చెరువు దగ్గరికి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి వేళల్లో కార్యకలాపాలు వద్దు: మత్స్యకారులు మరియు రైతులు రాత్రి వేళల్లో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రమాదాల గురించి సమాచారం ఇవ్వండి: చెరువు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులను గమనించినా, వెంటనే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టవచ్చని ఎస్పీ తెలిపారు.నిరంతర గస్తీ: ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి, చెరువు వద్ద క్రమం తప్పకుండా పోలీసు గస్తీ బలగాలు అందుబాటులో ఉంచాలని ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ సమీక్షా కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ పాల్గొన్నారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉందని, విపత్కర పరిస్థితుల్లో అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

## జోరు వానతో ఉప్పొంగిన ఈసీ వాగు

• పంటపోలాలో పరవళ్లు నీట మునిగిన పంటపొలాలు, పూలతోటలు



**మొయినాబాద్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** మండలంలో జోరు వానలు కురియడంతో ఈసీ వాగు ఉప్పొంగి పంటపోలాలపై పరవళ్లు తొక్కిం ఉదయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ సమీపంలో గల ఈసీ వాగు నీటితో కళకళలాడుతూ పరవళ్లు తొక్కింది. దీంతో చుట్టు పక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి ఆనందంగా తిలకించారు. ఈసీ వాగు పరవళ్లు తొక్కి పంటపోలాలలో ప్రవహిస్తుండడంతో వరి మళ్లు, కూరగాయల వంటలు, పూలతోటలు నీట మునిగాయి. ఈసీ వాగు పక్కనే ఉన్న అమ్డాపూర్ గ్రామాన్ని తాకుతూ ఉధృతంగా ప్రవహించింది. రక్తమైసమ్మ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్హాల్లో భారగా వర్షం నీరు చేరింది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీటితో అమ్డాపూర్, బాకారం లింక్ రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత 2–3 సంవత్సరాల తరువాత ఈరోజు వచ్చిన ఈసీవాగు వరవళ్లు అధికంగా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈసీ వాగు చుట్టు పక్కల ఎటు చూసిన వరద నీరు ప్రవహిస్తు నీటితో జోరుగా ప్రవహించింది. ఈ నీరంతా హిమాయత్ సాగర్ చెరువులోకి తరలివెళ్లింది.

## సకాలంలో రైతులకు సరిపోను యూరియా అందించాలి



**కొమురవెల్లి, ఆగస్టు 19 (జనం సాక్షి) :** మండలంలోని రైతులకు సకాలంలో సరిపోను యూరియా అందించాలని సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైనాయని ఒకరి మీద ఒకరు నెట్టేసుకోవడం తప్ప రైతులకు ఓ రగబెట్టింది ఏమీ లేదని ఆయన విమర్శించారు రైతులు కలుపు తీసి యూరియా వేసే సమయంలో యూరియా దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ పనులు మానుకొని రోజుల తరబడి యూరియా కోసం తిరుగుతున్నారని అది కూడా రైతుకు సరిపోను ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానితో వ్యవసాయ పనులు పూర్తిగా కుంటుపడుతున్నాయని యూరియాతోపాటు షాపు యజమానులు వేరేది రైతులకు ఇప్పుడు అవసరం లేనిది లింకు పెట్టి ఇవ్వడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అలా కాకుండా రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వాలని గొప్పలు చెప్పుకోవడం మానేసి రైతులకు మేలు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి మండల నాయకులు తేలు ఇస్తారి బక్కెల్లి బాలకిషన్ పుల్లంపల్లి సాయిలు నీల బిక్షపతి మేకల కృపాకర్ తాడూరి భరత్ కుమార్ నూకల శ్రీనివాస్ దాసరి బాలస్వామి కర్రుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## వ్యాధుల బారినపడకుండా అవగాహన

**తాండూరు, అగస్టు 19 (జనంసాక్షి) :** వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు పరిసరాలను పరిశుభ్రపరుచు కోవాలని డిప్యూటీ డిఎం హెచ్ ఓ రవీంద్ర యాదవ్ తెలిపారు.ప్రస్తుత వర్షాకాలం లో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకుగాను వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మంగళవారం తాండూర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం హెచ్ ఓ రవీంద్ర యాదవ్ స్థానిక ఆశ కార్యకర్తల సమక్షంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దోమల వలన తాండూరు పట్టణంలో విజృంభిస్తున్న డేంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరానగర్, మల్రెడ్డిపల్లి బెగ్గర్స్ కాలనీ పర్యటించానని చెప్పారు. ఇప్పటి వరకు రాజీవ్ కాలనీ, ఇందిరమ్మ



కాలనీలో కేసులు అధికంగా నమోదయ్యాయని వివరించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగునీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవడం తోపాటు వేడి చేసిన నీటిని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం పార్వతీ, ఆశ కార్యకర్త, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బోయ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్కువద్ద వరద నీటిని తొలగించిన హైడ్రా



**హైదరాబాద్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** కేబీఆర్ పార్కు వద్ద నిలిచిన వరద నీటిని హైడ్రా తొలగించింది. కేబీఆర్ పార్కులోంచి భారీ మొత్తంలో వచ్చిన వరద రోడ్డుమీద నిలబడగా.. హైడ్రా, ట్రాఫిక్, జీహెచ్ ఎంసీ సంయుక్తంగా ఆ నీటిని తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశాయి. కేబీఆర్ ప్రధాన గేటు నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వైపు వెళ్లే మార్గంలో నీరు నిలిచిపోయింది. ఆ నీటిని హైడ్రాకు చెందిన నీటి ఇంజిన్లను పెట్టి బయటకు తోడేశారు. నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి ఈ పనులను పర్యవేక్షించారు. కేబీఆర్ పార్కు రోడ్డును దాటి వెళ్లేందుకు ఉద్దేశించిన పైపు లైన్లు విస్తరించాల్సి ఉందని.. రోడ్డుకు ఒకవైపే వెంట్ ఉండడం మరోవైపు రోడ్డు మీద నుంచే నీరు పోవాల్సిన పరిస్థితి ఉంది. వెంటనే ఈ సమస్యను కౌన్సిల్‌లో పెట్టి పైపులైన్లు ఏర్పాటు పనులను మంజూరు చేయిస్తామని మంత్రితో పాటు మేయర్ ఈ సందర్భంగా అధికారులకు చెప్పారు. అప్పటివరకూ ఇక్కడ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మోమిన్‌పేట, ఆగస్టు 19 (జనం సాక్షి) :** భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు బుధవారం మోమిన్ పేట మండల పరిధిలోని కాస్లాబాద్ నంది వాగు ప్రాజెక్టు వద్ద నీటి ఉధృతిని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంది వాగు ప్రాజెక్టు ఆయకట్టు అలుగు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున కాక్లాబాద్ కాక్లాబాద్ తాండ రాళ్ళ గూడుపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలు దారి పొడవునా నడిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో నీటి ప్రవాహాన్ని గమనిస్తూ 100 హెల్ప్ లైన్ కు సమాచారం అందిస్తే సకాలంలో పోలీసులు స్పందించి సహాయపడతారని ఆయన సూచించారు ఆయన వెంట డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ మోమిన్ పేట నవాబుపేట మర్పల్లి ఎస్సైలు ఏ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, అగస్టు 19 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సూచనలతో నిర్వహించే ప్రజావాణి ప్రజాప్రతినిధులతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు పలు సమస్యలను అధికారులకు పంపించారు.ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా క్షేత్రంలో ప్రజల నుండి వినతులు స్వీకరించడం తో పాటు వాటిని పరిష్కరించడంతో ప్రజలకు కూడా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఏర్పడి స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను



చెప్పుకుంటున్నారు.గతంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి, వాటిని పరిష్కరించాలని ధ్యాస, ఆలోచన గత పాలకులు చేయ్యలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తమ సమస్యలు ఎక్కడ చెప్పుకోవాలో తెలియలేదు, చాల రోజుల నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి గాంధీభవన్ వేదికైందన్నారు. మన ప్రభుత్వం ఏర్పడిన వెంబడే, సంక్షేమం, అభివృద్ధితో పాటు, ప్రజా సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో పెండింగ్ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరిగిందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గాంధీ భవన్ లో ఆర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. సమస్యలపై గాంధీభవన్ కు వచ్చిన ప్రజలు సంబంధిత కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అక్కడ సమస్యల పరిష్కార మార్గంలో ఏదైనా సమస్య తలెత్తుతే, తిరిగి మళ్లీ గాంధీభవన్ టీం సంప్రదించడానికి హెల్ప్ లైన్ నంబర్స్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ ఆర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల గురించి ఆర్జీలతోపాటు పలు సమస్యలపై ప్రజలు గాంధీభవన్ కు రావడం జరిగింది. ప్రజావాణికి వచ్చిన సమస్యలలో కొన్ని సమస్యలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవి కూడా ఉన్నవి అలాంటి సమస్యలను సమయాన్ని బట్టి సీఎంకు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తామన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**జడ్చర్ల, ఆగస్టు 19 (జనంసాక్షి) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, చెరువులు, వాగులు, వంతెనలు, వరద నీరు ప్రవహిస్తున్నరహదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని నస్రుల్లాబాద్ చెరువు అలుగు పారడంతో, నసుర్లాబాద్ వెళ్ళే రహదారిపై వరద నీరు ప్రవహిస్తున్న పరిస్థితిని మంగళవారం జిల్లా ఎస్పీ డి. జానకి పరిశీలించారు. ఈ సందర్భంగా రాకపోకలకు అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా పిల్లలను చెరువులు, వాగులు, వరద నీటి ప్రాంతాలకు వెళ్లనివ్వకూడదని, అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వర్షాల సమయంలో పుకార్లను నమ్మకుండా అధికారుల సూచనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శ్రీనివాస్, జడ్చర్ల ఎస్సై జయప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూ ర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు.మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికా ర్డులను పరిశీలించారు. స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీ లించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా




పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణే ష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు.అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి.సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని,గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసు లు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికా రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజ లకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసా న్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమ స్యలకు తక్షణ స్పందన తోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది ఉన్నారు.

## వరద ఉధృతిని పరిశీలించిన అధికారుల బృందం



**న్యాల్‌కల్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** మండలంలోని రేజింతల్ – ఎల్గోయి పంచాయతీ రాజ్ రోడ్డు పై ప్రవహిస్తున్న "మామిడి వాగు" వరద ఉధృతిని మంగళవారం అధికారుల బృందం పరిశీలించారు. ఉదయం తహసిల్దార్ ప్రభులు, ఎస్సై సుజిత్, ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల బృందం పరిశీలించారు. గత వారం రోజులతో పాటు, సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారు జామున కురిసిన మోస్తారు భారీ వర్షంతో 'మామిడి వాగు" వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో అధికారుల బృందం వాహనాలు, ప్రయాణికుల రాకపోకలను నిలిపివేశారు. ఈ రోడ్డు మార్గాన ప్రయాణం సాగించే వాహన చోదకులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, లేనిచో పెను ప్రమాదం తప్పదని అధికారుల బృందం హెచ్చరించారు. ఈ మేరకు ప్రమాదకరంగా మారిన వాగు వద్ద ఎస్సై పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి) :** బాల్య వివాహాలను నిర్మూలించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు లేదా 21 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలకు వివాహాలు జరిపిస్తే చట్ట ప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. మైనర్లకు జరిగిన వివాహాలను బాధితులు మేజర్లు అయినా రెండు సంవత్సరాల లోపు వివాహాన్ని రద్దు చేసుకోవడానికి జిల్లా న్యాయస్థానంలో పిటిషన్ వేసుకోవచ్చు అని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం. రఘు, సూర్యనారాయణ, వనపర్తి పాఠశాల అధ్యక్షులు, మందడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



**మక్తల్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మక్తల్ నుండి నారాయణపేట రోడ్డు శివారులోని నవోదయ వెంచర్‌లో మఖ్తల్ మండలంలోని కర్ని గ్రామానికి చెందిన భాను ప్రసాద్ గౌడ్, నాగర్ కర్నూలు జిల్లా తాడుర్ మండలం చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన నీరిడి సాయిరాం, అదే గ్రామానికి చెందిన మంథని సాయికుమార్ అనే ముగ్గురు వ్యక్తులు మాదకద్రవ్యాలు కలిగి ఉన్నారన్న పక్క సమాచారంతో మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగ వారు తమవద్ద గంజాయిని చూపించి వాటిని అమ్మడానికి అక్కడికి వచ్చినామని తెలిపారు. వారి వద్దనుండి 150 గ్రాముల గంజాయి, 5000/- రూ. ల నగదు, 03 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిపై ఎన్ డి పి ఎస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ మండలంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవించిన, నిల్వ ఉంచిన ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఎస్సై తో పాటు మక్తల్ పోలీసులు మనోహర్ రెడ్డి, నరేష్, శశిధర్ శ్రీను పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి) :** రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తనకు తెలపాలని కలెక్టర్ వైద్యులను కోరారు.ఈ సందర్భంగా సదరం క్యాంప్‌కై వచ్చిన వారితో మాట్లాడిసదరం క్యాంప్ సిబ్బంది రాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా ఆలస్యం అయిందని కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకొచ్చారు.అలాగే ఆసుపత్రి లో సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపి ఎంత మంది వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.సిటీ స్కాన్, ఎక్సరే గదులను సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖి సమయం లో డ్యూటీ డాక్టర్ జి ఆదిత్య, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ ప్రకాష్, డాక్టర్ రాఘవేందర్, ఆర్ ఎం ఓ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు ఉన్నారు.

# తెగిపోయిన రోడ్డును వెంటనే నిర్మించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



**శివ్వంపేట, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చుట్టుపక్కల ప్రాంతాలలోని చెరువులు, కుంటలు నిండడంతో పాంబండ, పోతులబోగూడ ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టు వద్ద రోడ్డు కొట్టుకుపోవడం జరిగింది. పార్టీ శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు లతో కలిసి మంగళవారం కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాంబండ వెల్దుర్తి రోడ్డు కల్వర్టుతో పాటు రోడ్డు పూర్తిగా తెగిపోయి భారీ గండి ఏర్పడిందని, ఈ రోడ్డుకు నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి ఇచ్చారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఆ స్థలంలో మూడు చెరువుల నీళ్లు వస్తాయని అంచనా వేయకుండా, ఆ స్థలంలో వంతెన కట్టకుండా కల్వర్టును నిర్మించడంతో ఇప్పుడు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయాన్ని గమనించి ఇక్కడ వంతెనను ఏర్పాటు చేయాలని మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎరుకలి భిక్షపతి, పాంబండ గ్రామ అధ్యక్షులు దుబ్బ శేఖర్, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, భాస్కర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, వెంకటేష్, రత్నాకర్, నాగరాజు, సుమన్, వంశీ, రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన రోడ్లతో అవస్థలు

- నడవలేని స్థితిలో ఆదర్శనగర్, శిల్పా వెంచర్ రోడ్లు
- కాలనీవాసులు మొరపెట్టుకున్నా స్పందించని అధికారులు



**సంగారెడ్డి, ఆగస్టు 19 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో కదా ఆదర్శనగర్ కాలనీ, శిల్పా వెంచర్ లలో రోడ్లు అద్వాన స్థితికి చేరుకున్నాయి. కాలు తీసి కాలు పెట్టాలంటే కాలనీ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అడుగు అడుగు గుంతలు పడడంతో వాహనదారులే కాకుండా కాలినడకన వెళ్లాలంటే కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు అలాగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేసిన స్పందన లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలలో పూర్తిగా నీరు నిలబడడంతో ఏ గుంత ఎంత లోతు ఉందో తెలియక అందులో నుంచి నడిచి కొంతమందికి గాయాలైన సంఘటనలు జరిగినట్లు కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి సి సి రోడ్లు వేయించాలని నర్సింగ్, మాణిక్ రెడ్డి, కిషన్, శ్రీకాంత్,వెంకట్, జయశ్రీ, సుశీల్, అర్షద్ తో పాటు ఆదర్శనగర్, శిల్పా వెంచర్ ప్రజలు కోరుతున్నారు.

# చెరువు, కుంటల వద్దకు ఎవరూ వెళ్లొద్దు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివ్వంపేట, ఆగస్టు 19 (జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం శివంపేట మండలం ఏదుల్లాపూర్, ఉసిరిక పల్లి ఉమ్మడి చౌరస్తా నుంచి వెల్దుర్తి కి వెళ్లే దారిలో పోతులబోగూడ శివారులో వర్షాల వల్ల డబల్ రోడ్డు ధ్వంసమై, మొత్తం తెగిపోయింది. ఈ తెగిపోయిన రోడ్డును ఆర్‌అండ్ బీ అధికారులతో కలెక్టర్ పరిశీలించారు. ఆ తర్వాత మండల పరిధిలోని గుండపల్లి గ్రామంలోని పబ్బన్న కుంట నీటి కాల్వ తెగిపోయిన దానిని కూడా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలద్రి, ఇరిగేషన్ డీఈ బుజ్జిబాబులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. అప్రమత్తతే సంపూర్ణ రక్ష అనే నినాదంతో ప్రజలందరూ అధికారులకు సహకరించాలన్నారు. పొంగుతున్న వాగులు చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల గురి కావద్దని కలెక్టర్ సూచించారు. గండ్లపల్లి పొలాల్లో నీటి కాలువ గండిని పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టామని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు వరద నీటి వలన ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కిషన్, ఏఈవో భువనేశ్వరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేంధర్ రెడ్డి



**శివ్వంపేట, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ఆశ వర్కర్లకు రూ.18 వేలు నిర్ణిత వేతనం ఇచ్చి, పదోన్నతులు బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం శివ్వంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ పవన్ ఆశ వర్కర్లతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. ధర్నాల సమయంలో రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, ఖర్చులకు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, పదోన్నతులు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్న హామీలు ఇచ్చి తుంగలో తొక్కారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె, మేనిఫెస్టో ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బీమా రూ. 50 లక్షలు, మట్టి ఖర్చుల కు రూ.50 వేలు అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిసెంబర్ 10 న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ఏటా 20 రోజుల వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనం తో కూడిన మెడికల్ సెలవులు వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశల సంఘం మండల అధ్యక్షులు గోపమ్మ, కార్యదర్శి రేణుక, మాధవి, స్వప్న, సునంద, పద్మ, హరిత, అనుసుజా తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోసం మహా ధర్నా

- పీఆర్టీయూ మండల అధ్యక్షులు చంద్రమౌళి

**సంగారెడ్డి, ఆగస్టు 19 (జనం సాక్షి) :** సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహిస్తున్నట్లు పిఆర్టియు మండల అధ్యక్షులు చంద్రమౌళి పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి పాఠశాలలో మహాధర్నా కు సంబంధించిన గోడపత్రికని మండల విద్యాధికారి భీమ్ సింగ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయూ మండల నాయకులు ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రతని కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ సీపీఎస్ విధానం




వలన గత ఇరవై సంవత్సరాలుగా అనేక మంది ఉపాధ్యాయుల యొక్క కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముప్పై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సేవలందించి ఉద్యోగులకి పెన్షన్ సౌకర్యం తీసివేసి సీపీఎస్ విధానాన్ని అమలుపరచడం చాలా బాధాకరం అన్నారు.. ప్రస్తుతం రిటైర్ అవుతున్న సీపీఎస్ ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను కంటే తక్కువ పెన్షన్ వస్తుందని ఉద్యోగుల యొక్క కష్టార్జితాన్ని షేర్ మార్కెట్ పాలుజేసి, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకి పెన్షన్ వసతి తెసేయడాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సెప్టెంబర్ 1నపీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగే మహాధర్నాలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య,అశోక్, తుల్జయ్య, చంద్రశేఖర్, యాదయ్య, కరుణాకర్ రెడ్డి, రవి, ప్రకాశం, మనోహర్ రెడ్డి శైలజ,శరణమ్మ, ఉమారాణి, సౌజన్య అనిల్, సిద్దేశ్వర్, వీరన్న, కిష్టయ్య శ్రీకాంత్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి



**మానవపాడు, ఆగస్టు 19 (జనం సాక్షి) :** భారీ వర్షాల కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. మంగళవారం మానవపాడు మండలంలోని నారాయణపురం గ్రామంలో.. రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దాటడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ, అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నీటి మట్టం మరింత పెరిగిన సందర్భంలో, ప్రజలు సురక్షితంగా గ్రామానికి చేరుకునేందుకు డైవర్షన్ రోడ్డు ఏర్పాట్లు చేసి,ఇతర మార్గం ద్వారా రాకపోకలు సులభం చేయాలని సూచించారు.అండర్‌పాస్ వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బంది ప్రమాదాల సంభవించకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ప్రజలు భారీ వర్షాల వల్ల ప్రమాదాల సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ, ఎస్.ఐ చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జోరువానతో రైతన్నలు కుదేలు!

- చెరువులను తలపిస్తున్న వ్యవసాయ పొలాలు
- వరద ఉద్ధృతితో కొట్టుకపోయిన వరి నాట్లు..
- భారీగా ఏర్పడ్డ ఇసుక మేటలు





**మంగపేట ఆగస్ట్ 19(జనంసాక్షి) :** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి సైతం రైతన్నలు కుదేలయ్యారు. మండల వ్యాప్తంగా సోమవారం కురిసిన భారీ వర్షానికి రైతన్నకు అపార నష్టమే మిగిలిందని రైతన్నలు కన్నీరు మున్నిరయ్యారు. అధికంగా వర్షం కురవడంతో వాగులు వంకలు చెరువులు కుంటలు వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహించి వ్యవసాయ పంట పొలాల్లో వరద నీరు చేసి వరి నాట్లు కొట్టుకపోవడంతో వేళల్లో ఎకరాలు నీట మునిగి తీవ్ర నష్టాన్ని మిగిలిచ్చిందని ఆవేదనను వ్యక్తపరిచారు. సోమవారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి తిమ్మంపేట పెద్ద చెరువు వరద నీరు కాలువలో నుండి ప్రవహిస్తూ ఉండడంతో ఒక్కసారిగా కాలువ గండిపడి తెగిపోవడం వలన పక్కనే ఉన్న వరి పొలంలో వరద పడి పూర్తిగా కొటకపోవడం జరిగిందని రైతులు తెలిపారు. వరద ప్రవహించిన ప్రాంతమంతా వరి నాటు పూర్తిగా కొట్టకపోయి ఇసుక మేటలు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయని రైతు ఆవేదన వ్యక్తపరిచారు. అలాగే ఉప్పల నరసయ్య చెరువు వరద ఉధృతి వలన పక్కనే గల వ్యవసాయ పొలాల్లో వరద నీరుచేరి వరి నాటు పూర్తిగా మునిగిపోయింది. ఈ విషయంపై వెంటనే అధికారులు విచారణ చేపట్టి ప్రభుత్వ నుండి నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా చూడాలని వారు అధికారులను కోరారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షం వల్ల తిమ్మంపేట పెద్ద చెరువు నుండి ఆయకట్టు రైతులకు నీరు వెళ్లేటువంటి కాలువకు భారీ మొత్తంలో పెద్ద గండి పడి రోడ్డు పూర్తిగా కోతకు గురై తెగిపోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ఇరిగేషన్ డిఈ రవికుమార్, ఏఈ మహమ్మద్ వలి లు గండి పడిన కోతకు గురైన కాలువ తీరును పరిశీలించారు.

# యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వాడాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి) :** జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పార్ పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,పోలీసు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని, సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరియాను సకాలంలో అందిస్తామని తెలిపారు. రైతులకు రాయితీతో 265 రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 14వ తేదీన సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని, అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సందర్శన



**గూడూరు,ఆగస్ట్19(జనంసాక్షి):** గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.మంగళవారం గూడూరు మండలంలోని భూపతిపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు,అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని,కాలానుగుణ వ్యాధులు సంక్రమించే సమయం కాబట్టి సిబ్బంది అందరూ అందుబాటులో వుండాలని,అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్,స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## తాడిచర్ల ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

**మల్హార్,ఆగష్టు 19(జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా తాడిచర్ల ఓపెన్ కాస్ట్ లోకి భారీగా వర్షపు నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్ప డింది. ఓపెన్ కాస్ట్ లో రోజుకు లక్ష మెట్రిక్ టన్నుల ఓబీ, ఆరు వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. మూడు రోజుల వర్షాల కారణంగా 18 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఓబీకి అంతరాయం ఏర్పడిందని ఏఎమ్మా ర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

## స్వర్ణ ప్రాజెక్ట్ పరిశీలన



**సారంగాపూర్, ఆగస్టు 19(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలం జాం గ్రామ సమీపంలో గల కల్వర్టు ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కల్వర్టులు వరద నీటి ఉధృతికి దెబ్బతిన్నాయని, తిరిగి త్వరితగతిన వాటికి మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో - ఔట్ ఫ్లో సంబంధిత వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్ తో పాటు జిల్లా, మండల ,పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## లింగాపూర్ చెరువు ఉధృతి

ప్రయాణికులకు ఇబ్బంది



**సారంగాపూర్, ఆగస్టు19(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలంలో లింగాపూర్ గ్రామంలోని ఉన్న చెరువు కురిసిన వర్షాలకి నీటి ప్రవాహం పెరగడంతో పెండల్దరి, ఇప్ప చెల్మ గ్రామస్తులకు వెళ్ళాలంటే కష్టంగా మారింది. మంగళవారం ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాగు పొంగి పొర్లటంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వాగుల ఉధృతి కారణంగా పెండలదారి వాసులు నిత్యావసర సరుకులు రావాలంటే వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి ప్రయాణికులకు రోడ్డు మార్గం వేయించాలని కోరారు.

# కాశీబుగ్గ ప్రాంతంలో క్లినిక్‌లలో తనిఖీలు

- ఎల్ఐసీ ఏజెంట్‌గా చేస్తూ డాక్టర్ బోర్డు.. ఆర్ఎంపీ అసిసోయేషన్ ప్రెసిడెంట్ అంటూ ఇష్టారీతిన వైద్యం
- ఆంటీ బయోటిక్స్, స్టేరోయిడ్స్, మలేరియా ఇంజెక్షన్స్ స్వాధీనం
- మరో వ్యక్తి ఎక్స్‌రే టెక్నిషియన్ ఎంబీబీఎస్ డాక్టర్!



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 19(జనంసాక్షి):** సోమవారం సాయంత్రం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం చైర్మన్ డా కె. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డి. లాలయ్య కుమార్ ల ఆదేశాల మేరకు వరంగల్ నగరం లోని కాశిబుగ్గ ప్రాంతంలో ఇద్దరు నకిలీ వైద్యుల సెంటర్స్‌పై కౌన్సిల్ సభ్యులు డా వి.నరేష్ కుమార్ , జిల్లా ఆంటీ క్వాకరీ కమిటీ సభ్యులు డా వి. రాకేష్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన మామిడి ఈశ్వరయ్య ఎల్.ఐ.సి ఏజెంట్గా పనిచేస్తూ తాను డాక్టర్ అని పోస్టర్లు పెట్టుకొని జిల్లా ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షుడినని, 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటూ రోగులను మోసం చేస్తున్నట్లు బయటపడింది. అతను చట్ట విరుద్ధంగా, ప్రభుత్వ అనుమతి లేకుండా త్రివేణి క్లినిక్ నడుపుతూ హాస్పిటల్ వలె బెడ్ ఏర్పాటు చేసి, యథేచ్ఛగా అవసరం లేకున్నా ఎటువంటి వ్యాధి నిర్ధారణ చేయకుండా హై డోస్ ఆంటీ బయోటిక్, మలేరియా ఇంజెక్షన్స్ మందులు రోగులకు ఇస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాడు. అదే ప్రాంతంలో మరో వ్యక్తి ఎస్ కే నయీమ్, ఎక్స్‌రే టెక్నీషియన్ చదివి, హిజమా కప్పింగ్ థెరపీ పేరు తొ అర్హత, అనుమతి లేని డిగ్రీ లు పెట్టుకొని, బెడ్స్ ఏర్పాటు చేసి సెలైన్ లు పెట్టడం, అశాస్త్రీయ పద్ధతులలో హైడోస్ స్టేరోయిడ్స్, ఆంటీ బయోటిక్ ఇంజెక్షన్స్ రోగులకు ఇస్తున్నాడు. వీరిపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఈ నకిలీ వైద్యులపై ఎన్ ఎం సి యాక్ట్, తెలంగాణ స్టేట్ మెడికల్ ప్రాక్టీషనర్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా. వి. నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ముప్పుకు గురిచేస్తున్న నకిలీ వైద్యులపై తాము కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు తప్పనిసరిగా నమోదైన అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని, అనుమానాస్పదమైన నకిలీ వైద్యుల సమాచారం 9154382727కి వాట్సాప్ లేదా **antiquackerytsmc@onlinetsmc.in** మెయిల్ అందిస్తే కౌన్సిల్ తగు చర్యలు తీసుకుంటుంది" అని తెలిపారు.

# నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహా ముత్తారం ఆగస్టు 19( జనం సాక్షి) :** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జయశంకర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహా ముత్తారం మండలంలోని ముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. మంగళవారం వర్షాల కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహించడంతో నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అజాం నగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి అనూష, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి జూపల్లి



**కడెం, ఆగస్టు 19(జనంసాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి చేరుకున్న సురేష్ మృతదేహం

**అంత్యక్రియల్లో పాల్గొన్న తహసీల్దార్**



**దస్తురాబాద్,ఆగస్టు 19 (జనంసాక్షి):** మండలంలోని మున్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన సంగ సురేష్ మృతదేహం మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. సురేష్ ఇటీవలే ఉపాధి నిమిత్తం ఉజ్బెకిస్తాన్ దేశానికి వెళ్లాడు. అక్కడి గుండె పోటుతో మరణించాడు. దాదాపు నెల రోజుల తర్వాత స్వగ్రామానికి చేరుకున్న సురేష్ మృతదేహం చూసి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సురేష్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. దాదాపు నెల రోజుల తర్వాత స్వగ్రామానికి సంగ సురేష్ మృతదేహం చేరుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వగ్రామంలో నిర్వహించిన సురేష్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# రైతన్న తిప్పలు పడొద్దు.. నేను చూసుకుంటా..

**సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటాం,కొంచెం ఓపిక పట్టండి**

**ప్రభుత్వ నిబంధనలకు లోబడి యూరియాను పంపిణీ చేయాలి**

**మానుకోట ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వెల్లడి**



**గూడూరు,ఆగస్టు19(జనంసాక్షి):** రైతన్నలు తిప్పలు పడొద్దు, యూరియా అందేలా నేను చూసుకుంటా, కొంచెం ఓపిక పట్టండి అని మానుకోట ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి రైతులకు ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకొని,గోదాముల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుడదని,యూరియా బస్తాల కోసం నానా తంటాలు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎస్పి మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను తనిఖీ చేసి, గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించినారు.నిల్వ ఉంచిన ఎరువులను తప్పనిసరిగా రైతులకు పంపిణి చేయాలని అన్నారు.ఈసందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని,యూరియా స్టాక్ ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు, ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణి చేయడం జరుగుతుందని, అధికారులు రైతులకు అవగాహనా కల్పించాలని ఆదేశించారు.రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయనుకోవాలని, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రంగం దృష్టి పెట్టిందని,అన్ని మండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వ,అధికార యంత్రంగం కృషి చేస్తుందని, ప్రతి మండలానికి సరియడు యూరియా లోడ్ లు వస్తాయని, రైతులు కొంత సంయవనం పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పి తిరుపతి రావు,గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి, వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నాగ భవాని,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు,డిసిఓ ఎన్వి రావు, మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

**యూరియా బస్తాల కోసం షాపుల ముందు నిద్రిస్తున్న మహిళలు**

మండలంలో యూరియా బస్తా ల కొరత అధికంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా గూడూరుకు యూరియా బస్తాలు లేకపోవడంతో సొసైటీ కార్యాలయం ముందు ఉన్న షాపుల వద్దనే మంగళవారం యూరియా బస్తాలు వస్తాయని తెలుసుకున్న రైతులు,మహిళలు సోమవారం రాత్రి గూడూరులో బస్తాల కోసం మహిళలు నిద్రిస్తున్నారు.

## భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

**కలెక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ ప్రతినిధి,ఆగష్టు 19(జనంసాక్షి):** భూభారతి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు అందరూ సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, వివిధ మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీఓల పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్ల వద్ద పెండింగి కేసుల వివరాలు కారణాలపై సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో భూభారతి దరఖాస్తుల పరిష్కారం ను పూర్తి చేయాలని, పరిష్కరించలేని దరఖాస్తుల వివరాల నివేదికలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో జాగ్రత్తలు వహించాల్సిందిగా సూచించారు. మండల తహసిల్దార్ల కార్యాలయాలలో విధిగా రిజిస్టర్లను తప్పనిసరి నిర్వహించడం తోపాటు బయోమెట్రిక్ అటెండెన్స్ , పర్సనల్ రిజిస్టర్, రికార్డ్ మెయింటెనెన్స్ చేయాల్సిందిగా సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20 ఆగస్టు 2025

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో టియు జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు, పోలీసు తూటాలకు భయపడకుండా రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా ఉద్యమంలో పాల్గొన్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని లేనిపక్షంలో మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్, క్రిస్టఫర్, బి.లావణ్య, వైస్ ప్రెసిడెంట్స్ అంజలి కుమారి, హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జారెడ్డి, సలహాదారులు శంకర్ రావు, తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లారా, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జటంగి సౌనయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగుజ్జు రామచంద్రయ్య, టియుజేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనే విజయ, ఖమ్మంపాటి లక్ష్మమ్మ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక జిల్లా అధ్యక్షురాలు తండు దేవిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల ఉమా, పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శి సుజాత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె.సయ్యద్, చిత్తలూరి లింగయ్య, దుబ్బ రమేష్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, తన్నీరు వాసుదేవ్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, అబ్దుల్ కరీం, మాదా శ్రీనివాసరావు, ఓగిరాల సుజి, రాములన్న, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బాలూనాయక్



**దేవరకొండ, ఆగస్టు 19 (జనం సాక్షి) :** ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ప్రతి కష్టాన్ని తన కష్టంగా భావిస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెండ్లిపాకల కెనాల్‌లో ముంపునకు గురవుతున్న 32 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 3 కోట్ల 90 లక్షల నష్టపరిహారం చెక్కులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామని, భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలా, ఇరిగేషన్ ఈ ఈ నెహ్రూ, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడ్ ప్రభుత్వ దవాఖాన ముందు ఆశాల ధర్నా



**పాలేరు, ఆగస్టు 19 (జనం సాక్షి) :** తిరుమల యాపాలెం మండలం సుబ్లేడ్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశా వర్కర్ల.రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సి ఐ టి యు.అనుబంధ సంస్థ ద్వారా ధర్నా నిర్వహించి. వినతిపత్రం సుబ్లేడ్ వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టరు వసుంధర.కుఇచ్చారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ వీరన్న మాట్లాడుతూ కాంగ్రెప్ ప్రభుత్వం వచ్చి. రెండు సంవత్సరాల కావస్తున్న ఆషా వర్కర్ల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేప్రసీ సర్వే నిర్వహించిన డబ్బులు మూడు. సంవత్సరాల వి ఇవ్వడం లేదని సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని దశల వారీ పోరాటం చేస్తామని 25వ తేదీ ఖమ్మం కలెక్టర్. కార్యాలయం వద్ద సెప్టెంబరు 1వ.తారీఖున హైదరాబాద్‌లో ధర్నా ఉంటుంది అని రెండు నెలలు గడుస్తున్న. వేతనాలు ఇవ్వడం లేదని వారి ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకుని వారికి వాగ్దానం చేసిన మేరకు.18000.ఫిక్సిడ్. జీతాలు ఇవ్వాలని దురదృష్ట వశాత్తూ.మరణిస్తే.. 50లక్షలు ఏకాగ్రేషియా. ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలని పెండింగ్. బిల్లులు ఏక కాలంలోనే ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.మోటమర్రి నాగేంద్ర కూరపాటి లత తిమ్మిడ్ సాయిధమ్మ సత్యవతి లీల. అరుణ పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి
- తల్లంపాడులోని నరసింహాపురంలో పంటల పరిశీలన



**ఖమ్మం రూరల్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులోని నర్సింహాపురం గ్రామంలో నీట మునిగిన రైతుల పంట పొలాలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం రూరల్ మండలం వ్యాప్తంగా తుఫానుతో నల్లరేగడి నేలలు పూట పెట్టినట్లుగా తెలిపారు.రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు . ఎకరానికి 50 వేలు పెట్టుబడి పెట్టి తుఫానుకు నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు . ఈ సంవత్సరం అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పంటలు పండించిన చేతికి వచ్చే పరిస్థితి లు కనపడట్లేదని వారు ఆవేదన చేశారు వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించారు. తుఫానుకు నష్టపోయిన అన్ని పంటలను ప్రభుత్వం సర్వే చేసి పంట నష్టపోయిన రైతులు పరిహారం అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు భాస్కరరావు, నాయకులు బానోతు రాంకోటి, పాల్తియా శ్రీను, సిద్ధంశెట్టి ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ప్రతి విద్యార్థినికి ఆర్ బిఎస్ కె డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా బాలిక చైతన్యం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలకు విద్య,మానసిక స్థితి,ఆరోగ్యం,పోషణపై కేజీబీవీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్,వెల్ఫేర్ హాస్టల్స్‌లకి సంబంధించిన టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలిక చైతన్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రతివారం ఒక రోజు ఒక శాఖ అధికారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలీస్ వారిచే భద్రతా,సైబర్ సెక్యూరిటీ వైద్య ఆరోగ్యశాఖ వారిచే వ్యక్తిగత పరిశుభ్రత, విద్యాశాఖ వారిచే కెరియర్ గైడెన్స్,మహిళా శిశు సంక్షేమ శాఖ వారిచే పిల్లలకి చట్టాలపై,పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో గర్ల్, చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి పాఠశాలలో బాలిక చైతన్యం కార్యక్రమానికి ఒక టీచర్‌ని నోడల్ అధికారిగా నియమిస్తూ బాలికలకు కుటుంబ సభ్యులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆత్మవిశ్వాసం పెంపొందించి మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు.ఇంటర్ తర్వాత నీట్,ఐఐటి, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థినిలను సిద్ధం చేయాలని అన్నారు. వాటి కొరకు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సైకాలజిస్ట్ డాక్టర్ రిషికేష్ గిరి ప్రసాద్, యూనిసెఫ్ సీనియర్ మేనేజర్ డేవిడ్ రాజ్ టీచర్లకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జేసీడీఓ పూలమ్మ, సిడిపిఓ కిరణ్మయి, మహిళా శిశు సంక్షేమ అధికారులు రవి, చైతన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీని డీసీఎం ఢీకొట్టడంతో ఇద్దరు దుర్మరణం

- మరో నలుగురికి తీవ్ర గాయాలు



**చింతపల్లి, ఆగస్టు 19 (జనం సాక్షి) :** రోడ్డుపైన నిలిపి ఉన్న లారీని వెనక నుండి డీసీఎం వాహనం ఢీకొట్టగా ఇద్దరు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో వనం మైసమ్మ గుడి వద్ద హైదరాబాద్ హైవేపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారు అబ్దుల్ మహమ్మద్ ఖురేషి32 ఏళ్ళు, గొర్రెల వ్యాపారం, నివాసం కల్వకుర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తండ్రి అబ్దుల్ ఖాదర్ ఖురేషి 65 అతని స్నేహితుడు మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ 56లు కలిసి హైదరాబాద్ వెళ్లడం కొరకు కొండమల్లెపల్లికి వచ్చి అక్కడే ఉన్న తమ పరిచయస్తులు షేక్ హుస్సేన్, షేక్ నజీర్, మొహమ్మద్ కలీమ్, షేక్ వాజిద్‌లతో కలిసి డిసిఎం వాహనం నంబర్ టీఎస్12 యుసి5095 లో హైదరాబాద్ వైపు బయలుదేరారు. తేదీ: 19-08-2025 తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో వాహనం వనమైసమ్మ ఆలయం సమీపంలోని హైవేపైకి చేరగా ఒక లారీ నంబర్ టి ఎస్ 07 యు ఎఫ్ 5903 ను రోడ్డు మీద ఎలాంటి హెచ్చరిక లైట్లు లేకుండా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉంచడంతో డిసిఎం వాహనం ఆ లారీని వెనుకనుండి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అబ్దుల్ ఖాదర్ ఖురేషి, మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించే మార్గంలోనే మృతి చెందారు. అంతేకాక, డీసీఎంలో ఉన్న మరో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి



**ఖమ్మం, ఆగస్టు 19 (జనం సాక్షి) :** జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రతి యేటా సీజనల్ వ్యాధుల బారీనపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికే కొణిజర్ల మండలంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లో తగినన్ని మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బందిని నియమించాలని అవసరమైతే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం కావాలని సురేష్ కోరారు. పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి సహా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ అప్పగించినా ప్రారంభించడం లేదని శిథిల భవనాల్లో వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణం భవనాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎడ తెగని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా మెట్ట పంటలు దెబ్బతిన్నాయని నదులు, వాగులు, ఏర్ల పరివాహక ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగాయని నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను రక్షించుకునేందుకు ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

## ఇందిరానగర్‌కాలనీ నీటి సమస్యపై కమిషనర్‌కు వినతి



**రాజేంద్రనగర్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు ఇందిరానగర్ కాలనీ వాసులు నీటి సమస్య పై కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డికి కాలనీవాసులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దానికి స్పందించిన ఆయన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రకి సమస్యల పై వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, నాయకులు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 36 అడుగులు

- కొనసాగుతున్న గోదావరి వరద



**భద్రాచలం, ఆగస్టు 19 (జనంసాక్షి) :** భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం 36. 30 అడుగులలో గోదావరి వరద కొనసాగుతున్నది. సోమవారం రాత్రి 38. 50 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం నాలుగు గంటల పాటు స్థిరంగా ఉండి మంగళవారం ఉదయం నుండి తగ్గుతూ సాయంత్రానికి 36. 30 అడుగులకు చేరుకున్నది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 36 అడుగులకు నీటిమట్టం కొనసాగుతూ ఉండటంతో స్నాన ఘట్టాలు ఇంకా వరద నీటిలో ఉండటంతో భక్తులు పలు ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం వద్ద 9, 69, 765 క్యూసెక్కుల ప్రవాహం దిగువకు ప్రవహిస్తున్నది. చతిస్గఢ్ లో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం డివిజన్ లోని తాలి పేరు రిజర్వాయర్ కు భారీస్థాయిలో వరద రావడంతో పాలిపేరు ప్రాజెక్టు 10 గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 14, 160 క్యూసెక్కుల నీరు గోదావరిలోకి వదులుతున్నారు.

## ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు పిలుపు




**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (జనం సాక్షి) :** ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ పట్టణ, పోచంపల్లి, బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు క్లాసు బోధించడానికి విచ్చేసిన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ మతోన్మాద ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల మీద దాడులు చేస్తూ ఇదేమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పైన నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను, అడవులను తన అనియాయులైన అంబానీ, అదానీలకు, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, స్వేచ్ఛ లాంటి వాటిని తొలగించి తన మనువాద ఎజెండను ప్రవేశపెట్టాలని చూస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో విద్య, వైద్యం, ఉపాధి సామాన్య మానవునికి అందే పరిస్థితి లేదని అన్నారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచడంతో పేదలు రెండుపూటల తిండి తినే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని స్కైలాబు బాబు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పెన్షన్ దారులు నూతన పెన్షన్లు ఇవ్వకపోవడం, పెంచి ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి వెంటనే ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. ప్రజలు తమకు ఉన్న సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉన్నదని అన్నారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20 నుండి 25 వరకు గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేసి గ్రామపంచాయతీల ముందు ఆందోళన చేపడతామని, 28 నుంచి 30 వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయాల ముందు దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోట రామచంద్రారెడ్డి , మాజీ జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

**జనంసాక్షి:**మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు, ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 370.64 పాయింట్లు లేదా 0.46 శాతం లాభంతో 81,644.39 వద్ద, నిఫ్టీ 103.70 పాయింట్లు లేదా 0.42 శాతం లాభంతో 24,980.65 వద్ద నిలిచాయి.టాప్ గెయినర్స్ జాబితాలో హెచ్ఎల్ఈ గ్లాస్‌కోట్, కేఐఓసీఎల్, ఐఎఫ్జీఎల్ రిఫ్రాక్టరీస్, వర్ధమాన్ పాలిటెక్స్, భారత్ గేర్స్ వంటి కంపెనీలు చేరాయి. నిట్కో, రిషబ్ ఇన్స్ట్రుమెంట్స్, ఆల్డిజి టెక్, రెలియబుల్ డేటా సర్వీసెస్, అప్పారల్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

## భారత్‌లో అమెరికన్ బ్రాండ్ బైక్ లాంచ్

**జనంసాక్షి:**అమెరికన్ వాహన తయారీ సంస్థ హార్లే-డేవిడ్సన్.. ఇండియన్ మార్కెట్లో తన 'స్ట్రీట్ బాబ్ 117' లాంచ్ చేసింది. కంపెనీ లాంచ్ చేసిన ఈ బైక్ ప్రారంభ ధర రూ.18.77 లక్షలు (ఎక్స్ షోరూం). ధరలు ఎంచుకునే రంగును బట్టి మారుతూ ఉంటాయి. చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉన్న ఈ బైకులో 1923 సీసీ వీ-ట్విన్ ఇంజిన్ ఉంటుంది. 13.2 లీటర్ల ఫ్యూయెల్ ట్యాంక్ కలిగిన ఈ బైక్ మొత్తం బరువు.. 293 కేజీలు (కర్బ్). ఇది 49 మిమీ టెలిస్కోపిక్ ఫోర్కులు ప్రీలోడ్-అడ్జస్టబుల్ మోనోషాక్ వంటివి పొందుతుంది.స్ట్రీట్ బాబ్ పొడవైన హ్యాంగర్ హ్యాండిల్‌బార్ పొందుతుంది. టర్న్ ఇండికేటర్లు హ్యాండిల్‌బార్‌పై ఉండటం చూడవచ్చు. ఇది చూడటానికి కొంత పాత మోడల్ మాదిరిగా అనిపించినప్పటికీ.. కొత్త పెయింట్ స్కీమ్ పొందుతుంది. టూ ఇన్ వన్ ఎగ్జాస్ట్ సిస్టమ్ కూడా ఉంటుంది. ఈ బైక్ రైడింగ్ మోడ్‌లు, డ్రాగ్ టార్క్ స్లిప్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, క్రూయిజ్ కంట్రోల్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్ వంటివి కూడా పొందుతుంది.



జీఎస్టీ శ్లాబుల క్రమబద్ధీకరణ..

# ట్రాక్టర్లు, బస్సుల ధరలు తగ్గింపు?

**జీఎస్టీ శ్లాబులను క్రమబద్ధీకరించా లని యోచిస్తున్నట్లు కేంద్రం ఇటీవల తెలిపిన నేపథ్యంలో ప్రధాన వాహనాలపై ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందులో ప్రధానంగా బస్సులపై పన్నును 28% నుంచి 18%కి, ట్రాక్టర్లపై పన్నును 12% నుంచి 5%కు తగ్గించే ప్రతిపాదనలున్నట్లు అంచనా వేస్తున్నారుప్రజారవాణాను మెరుగుపరచడం, వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో ఈ కేటగిరీల్లో అమ్మకాలను పెంచేందుకు ఈమేరకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.**



**న్యూఢిల్లీ, జనంసాక్షి:**జీఎస్టీ శ్లాబులను క్రమబద్ధీకరించా లని యోచిస్తున్నట్లు కేంద్రం ఇటీవల తెలిపిన నేపథ్యంలో ప్రధాన వాహనాలపై ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందులో ప్రధానంగా బస్సులపై పన్నును 28% నుంచి 18%కి, ట్రాక్టర్లపై పన్నును 12% నుంచి 5%కు తగ్గించే ప్రతిపాదనలున్నట్లు అంచనా వేస్తున్నారు.ప్రజారవాణాను మెరుగుపరచడం, వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో ఈ కేటగిరీల్లో అమ్మకాలను పెంచేందుకు ఈమేరకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించి, రైతులపై వ్యయ భారాన్ని తగ్గించే విస్తృత వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రాక్టర్లు, వాటి విడిభాగాలపై పన్నును తగ్గించడం వల్ల మూలధనం, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయంటున్నారు. దీనివల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుందని, గ్రామీణ ఆదాయాలు అధికమవుతాయని భావిస్తున్నారు. ఇదిలాఉండగా, కంపెనీలు తయారు చేసే యంత్రాలపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకునే అర్హతను కొనసాగించాలని యాజమాన్యాలు కోరుతున్నాయి. ఇన్‌పుట్ ట్యాక్స్‌లు ఎక్కువగా ఉన్నందున మరిన్ని రిఫండ్‌లు ఇవ్వడాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఎస్కార్ట్స్ కుబోటా డైరెక్టర్, సీఎఫ్‌వో భరత్ మదన్ తెలిపారు. ఇన్‌పుట్ ఖర్చులు ప్రస్తుతం 14-15 శాతంగా ఉన్నాయని, 12 శాతం అవుట్‌పుట్ ట్యాక్స్ ఉందని పేర్కొన్నారు.ట్రాక్టర్ అండ్ మెకనైజేషన్ అసోసియేషన్(టీఎంఏ) డేటా ప్రకారం, ట్రాక్టర్ అమ్మకాలు ఇప్పటికే పెరుగుతున్నాయి. దేశీయంగా 2025 జనవరి-జులై కాలంలో 14% పెరిగాయి. ఇది 5,50,948 యూనిట్లుగా ఉంది. గతేడాది 4,84,024 యూనిట్ల నుంచి పెరిగింది. ప్రస్తుతం 28% జీఎస్టీని ఎదుర్కొంటున్న బస్సులు, వాటి విడిభాగాలపై కూడా ఉపశమనం కల్పించవచ్చు. దీన్ని 18 శాతానికి చేర్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిపాదిత 10 పాయింట్ల తగ్గింపు ఈ విభాగంలో బలమైన వృద్ధిని నమోదు చేస్తుందంటున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ బస్సులకు ఇటీవలి ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఎంతో కలిసొస్తున్నాయి. గత రెండేళ్ల నుంచి ఈ సెగ్మెంట్లో మంచి పనితీరు కనబరిచినప్పటికీ జీఎస్టీ తగ్గింపు దీర్ఘకాలంలో ప్రయోజనకరంగా ఉంటుందని అశోక్ లేలాండ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా తెలిపారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) డేటా ప్రకారం, మీడియం, హెవీ బస్ సేల్స్ 2025 ఆర్థిక సంవత్సరంలో 23% పెరిగి 66,328 యూనిట్లకు చేరుకున్నాయి. లైట్ ప్యాసింజర్ క్యారియర్లు కూడా 6% పెరిగి 54,807 యూనిట్లకు చేరుకున్నాయి.

## యూజర్లకు షాకిచ్చిన జియో

### చౌకైన ప్లాన్ నిలిపివేత



**న్యూఢిల్లీ,జనంసాక్షి:**సాధారణంగా ఎక్కువమంది తక్కు వ ధరలో.. ఎక్కువ రోజుల వ్యాలిడిటీ ఉన్న మొబైల్ రీఛా ర్జ్ ప్లాన్లనే ఎంచుకుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పలు టెలికాం కంపెనీలు సరసమైన ప్లాన్స్ ప్రవేశపె డుతున్నాయి.అయితే రిలయన్స్ జియో మాత్రం రోజుకు 1జీబీ డేటా ఇస్తున్న రూ. 249 ప్లాన్‌ను నిలిపివేసింది.ఆగస్టు 18 నుంచి జియో తన ఎంట్రీ లెవల్ ప్లాన్ రూ. 249 (రోజుకి 1జీబీ డేటా, 28 రోజుల వ్యాలిడిటీ)ను నిలిపివేసింది. కాబట్టి ఇప్పుడు వినియోగదారులు రూ. 299 ప్లాన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ ప్లాన్ ద్వారా యూజర్ రోజుకి 1.5 జీబీ డేటా పొందవచ్చు. దీని వ్యాలిడిటీ కూడా 28 రోజులే.ఇప్పటి వరకు రూ. 249తో రీఛార్జ్ చేసుకున్న జియో యూజర్లు.. ఇకపై మరో 50 రూపాయలు వెచ్చించి రూ. 299 ప్లాన్ రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ ద్వారా రోజుకి 1.5 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎమ్ఎస్‌లు, 28 రోజుల పాటు అపరిమిత కాల్స్ పొందవచ్చు. కొంత ఎక్కువ డేటా కావాలనుకునే వినియోగదారులకు ఇది మంచి ఎంపిక అవుతుంది.ఇది కాకుండా రూ. 189 ప్లాన్ కూడా ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ ద్వారా 2జీబీ డేటా, 300 ఎస్ఎమ్ఎస్‌లు, 28 రోజులపాటు అపరిమిత కాల్స్ పొందవచ్చు. డేటా అవసరం లేదు అనుకున్న యూజర్లకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే కంపెనీ 1జీబీ డేటా ఇచ్చే ప్లాన్ తిరిగి ఎప్పుడు ప్రవేశపెడుతుంది? అనే వివరాలు వెల్లడికాలేదు. బహుశా ఈ ప్లాన్ మళ్ళీ తీసుకొచ్చే అవకాశం లేదని అనిపిస్తోంది.

## పేరుకుపోతోన్న 'వీఐ' అప్పుల కుప్ప

### నాన్ బ్యాంకింగ్ వనరుల ద్వారా నిధుల సమీకరణకు యత్నం

**న్యూఢిల్లీ,జనంసాక్షి:**బ్యాంకులు వంటి సంప్రదాయ రుణదాతల నుంచి కొత్త రుణాలు పొందడంలో అడ్డంకులు ఎదురవుతుండటంతో వొడాఫోన్ ఐడియా (వీఐ) బ్యాంకింగేతర వనరుల ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నిస్తోంది.సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం(ఏజీఆర్)కు సంబంధించిన బకాయిలు పెరుగుతున్నాయి. కంపెనీ మొత్తం రుణాలు రూ.2 లక్షల కోట్లకుపైగా పేరుకుపోవడంతో వీఐ ఈమేరకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రముఖ బ్యాంకులతో రుణాలపై చర్చలు నిలిచిపోవడంతో వీఐ మూలధన వ్యయం (కాపెక్స్) ప్రణాళికలను కొనసాగించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. వీఐ ఏజీఆర్ బకాయిల భారం రూ.75,000 కోట్లకు చేరడంతో కంపెనీ ఆర్థిక స్థిరత్వంపై ఆందోళనలు నెలకొన్నాయి. ఏజీఆర్ రుణాల పరిష్కారంపై మరింత స్పష్టత వచ్చే వరకు బ్యాంకులు కొత్త రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా లేవు. దాంతో సంప్రదాయ ఆర్థిక సంస్థల నుంచి నిధుల సమీకరణకు బదులుగా బ్యాంకింగేతర సంస్థల్లో రుణాల కోసం ప్రయత్నిస్తోంది. రూ.50,000-రూ.55,000 కోట్ల కాపెక్స్ కోసం ప్రైవేట్ క్రెడిట్ ఫండ్స్, ఇతర నాన్ బ్యాంకింగ్ రుణదాతల నుంచి నిధులను కోరుతోంది. 5జీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు సమకూర్చడంపై కంపెనీ దృష్టి సారించింది. డేవిడ్సన్ కెంప్నర్, ఓక్‌ట్రీ, వెర్డే పార్ట్‌నర్స్ వంటి సంస్థలు వీఐకి స్వల్పకాలిక రుణాన్ని అందించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే సంప్రదాయ బ్యాంకుల నుంచి వీఐ కోరిన రూ.25,000 కోట్లతో పోలిస్తే ఈ సంస్థలు తక్కువ మొత్తాన్ని అందించే అవకాశం ఉంది. కంపెనీ 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.2,440 కోట్లు ఖర్చు చేసింది. తన నెట్వర్క్ విస్తరణ, 5జీ రోల్‌అవుట్‌ను కొనసాగించడానికి మరో రూ.5,000-రూ.6,000 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 4.95 | ₹ 4.97 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
| --- | --- |
| ₹ 92,350 | ₹ 1,00,750 |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,26,000

# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు!

### అమెరికా సుంకాలతో కొలువులపై పెనుప్రభావం



**జనంసాక్షి:**భారత ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలు వివిధ రంగాలలో ఆందోళనలను రేకెత్తించాయి. ఆంక్షల కారణంగా సుమారు 3,00,000 ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణుల అంచనా.అమెరికా విధించిన సుంకాల ప్రభావం చాలా వరకు వస్త్ర పరిశ్రమ, రత్నాల పరిశ్రమలను ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఈ రంగాల్లో పనిచేస్తున్న లక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. అయితే.. ఎగుమతులు తగ్గినప్పటికీ.. దేశంలో డిమాండ్ ఉంటుందని, అమెరికా సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థ మీద పెద్దగా ప్రభావం చూపవని మరికొందరు చెబుతున్నారు.వస్త్ర, రత్నాల రంగాలను పక్కన పెడితే.. ఐటీ సర్వీస్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా అమెరికా సుంకాల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. ఆటో విడిభాల సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు కూడా ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశం ఉందని జీనియస్ హెచ్ఆర్‌టెక్ వ్యవస్థాపకులు సీఎండీ ఆర్‌పీ యాదవ్ అన్నారు. భారతదేశం వస్త్రాలను, రత్నాభరణాలను ఎక్కువగా అమెరికాకు ఎగుమతి చేస్తోంది. అయితే టారీఫ్స్ పెరగడం వల్ల ఇప్పుడు ఇది ప్రశ్నార్థకంగా మారింది. సుంకాలు పెరగడం వల్ల.. ధరలు పెరుగుతాయి. దీనివల్ల మార్కెట్‌లో అమ్మకాలు గణనీయంగా తగ్గుతాయి. అయితే మన దేశం ప్రత్యామ్నాయంగా వేరే దేశాలకు ఎగుమతి చేసుకోవడం ద్వారా.. నష్టాన్ని ఆపవచ్చు.అమెరికాకు భారత దేశం ఎగుమతులు 87 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది జీడీపీలో కేవలం 2.2 శాతం మాత్రమే. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక పరిశ్రమలు ప్రస్తుతానికి ప్రభావితం కాలేదు. భారత్ తన ఎగుమతులను ఇతర దేశాలకు మళ్లించగలదని టీమ్‌లీజ్ సర్వీసెస్‌లో ఎస్వీపీ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు.

## ఇక రైల్వేస్టేషన్లలోనూ లగేజీకి లెక్కే..

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రయాణికులకు రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఇక నుంచి ఎంతబడితే అంత బ్యాగేజీ తీసుకెళ్లడానికి కుదరదని తేల్చి చెప్పింది. ఎందుకంటే పరిమిత స్థాయిలోనే బ్యాగేజీని అనుమతించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది.విమానాశ్రయాలలో మాదిరిగానే, ఇప్పుడు ప్రధాన రైల్వే స్టేషన్లలో లగేజీని తూకం వేయనున్నట్టు ప్రకటించింది. నిర్దేశించిన పరిమితికి మించి ఎక్కువ లగేజీ ఉంటే అదనంగా చార్జీలు వసూలు చేస్తామని తెలిపింది. కాబట్టి ప్రయాణికులు రైలు ఎక్కేముందే తమ బ్యాగేజీ ఎంతుందో ఒకటికి రెండుసార్లు చూసుకోవాల్సి ఉంటుంది.



## రూ.90వేలతో అమెరికా నుంచి ఇండియాకు..

- చేతిలో 11 నెలల పసిపాప
- 'నా భార్య నన్ను పిచ్చోడిలా చూసింది'

**జనంసాక్షి:**చెన్నై,జనంసాక్షి: అమెరికాలో 14 ఏళ్లు పనిచేసి న్యూయార్క్ నుంచి చెన్నైకి వచ్చిన ఓ వ్యక్తి స్టార్టప్ సంస్థ ప్రారంభించినట్లు తెలిపిన పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.యూఎస్ నుంచి ఇండియా వచ్చే సమయంలో తన తన బ్యాంక్ ఖాతాలో కేవలం రూ.90,000 మాత్రమే ఉన్నాయని లింక్డ్‌ఇన్‌లో పోస్ట్ చేశారు. ఎలాంటి ఆర్థిక భరోసా లేకుండా 11 నెలల చిన్నారితో యూఎస్ నుంచి భారత్ వస్తున్న తనను తన భార్య ఓ పిచ్చిడిలా చూసినట్లు చెప్పుకొచ్చారు. వివేక్ తిరువేంగడం చేసిన ఈ పోస్ట్‌కాస్తా వైరల్‌గా మారింది.'యూఎస్ నుంచి భారత్ రావాలని నిర్ణయించుకొని 2020 డిసెంబర్ 23న న్యూయార్క్ నుంచి చెన్నైకి వన్-వే ఫ్లైట్ టిక్కెట్ తీసుకున్నాను. ఆ సమయంలో నా బ్యాంకు ఖాతాలో రూ.90,000 ఉన్నాయి. 11 నెలల చిన్నారిని, నా భార్యను తీసుకొని విమానం ఎక్కాను. నా భార్య నన్నో పిచ్చోడిలా చూసింది. ఇండియా వచ్చేది మరో కంపెనీలో చేరడానికో.. మంచి వేతనం కోసం పని చేసేందుకో కాదు. స్టార్టప్ కంపెనీ పెట్టాలని భావించాను. కొవిడ్ సమయంలో అది అంత సులువు కాదు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డాను. జాబ్ లేదు, ఆఫీస్ లేదు, ఇన్వెస్టర్లు లేరు. కేవలం ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ మాత్రమే ఉన్నాయి' అని తిరువేంగడం ఉన్నారు.'వర్కింగ్ ప్రొఫెషనల్స్ లక్ష్యంగా ఫిట్‌నెస్ కంపెనీని ప్రారంభించాలనుకున్నాను. కానీ కరోనా ప్రభావం కారణంగా ఇంకొంత కాలం వెయిట్ చేయమని కొందరు సలహా ఇచ్చారు. వారి మాటలు పట్టించుకోకుండా వెంటనే సంస్థను మొదలు పెట్టాను. ఐదేళ్ల తర్వాత చూస్తే నా కంపెనీలో 750ం ఉద్యోగులున్నారు. ఆరుగురితో కూడిన ప్రత్యేక బృందం కంపెనీని నడుపుతోంది' అని చెప్పారు. ఈ పోస్ట్‌పై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. '14 ఏళ్లుగా అమెరికాలో ఉంటే కేవలం రూ.90వేలు మాత్రమే మిగిలాయా? ఏం జరిగిందో వివరంగా చెప్పగలరా?' అని ఒకరు రిప్లై ఇచ్చారు. 'ఎలాంటి సేఫ్టీ లేకుండా ఇలాంటి సాహసం చేయడం నిజంగా భయంకరమైన విషయం' అని మరొకరు చెప్పారు.జీవితంలో ఆర్థికపరమైన నిర్ణయం తీసుకునేముందు జాగ్రత్తగా ఆలోచించి ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు. అందరికీ ఇలా విజయం సాధించడం సాధ్యం కాకపోవచ్చు. అందుకే సాహసోపేత నిర్ణయం తీసుకునేముందు చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని చెబుతున్నారు. ఏదైనా అత్యవసర సమయాల్లో కుటుంబం రోడ్డున పడకుండా ఉండాలంటే లైఫ్‌స్టైల్‌కు అవసరమయ్యేలా కనీసం ఏడాదిపాటు సరిపడే ఎమర్జెన్సీ ఫండ్‌ను క్రియేట్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

## 'నేను మారాను.. మీరే ఏం మారలేదు'..

### నవ్వులు పూయించిన జెలెన్‌స్కీ-ట్రంప్

**వాషింగ్టన్,జనంసాక్షి:**వైట్‌హౌజ్ వేదికగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన శాంతి చర్చలలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి.జెలెన్‌స్కీ సూట్ అద్భుతంగా ఉందంటూ అమెరికా మీడియా ప్రతినిధులు పేర్కొనగా.. తాను అదే చెప్పానంటూ ట్రంప్ అనడంతో నవ్వులు విరబూశాయి.మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు సోమవారం ఒవెల్ ఆఫీస్‌లో ట్రంప్-జెలెన్‌స్కీ, ఈయూ దేశాధినేతల మధ్య జరిగిన తాజా భేటీ పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. అధ్యక్షులు ఇద్దరూ యుద్ధం ముగింపు ప్రయత్నాలపై సానుకూల ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో.."ఈ సూట్‌లో మీరు అద్భుతంగా కనిపిస్తున్నారు. బాగున్నారు" అని గతంలో జెలెన్‌స్కీని విమర్శించిన బ్రియాన్ గ్లెన్ ప్రశంసలు కురిపించడం విశేషం. ట్రంప్ వెంటనే జోక్యం చేసుకొని.. గతంలో మీపై మాటలతో దాడి చేసింది కూడా ఈ విలేకరేనని చెప్పారు. "అవును నాకు గుర్తుంది" అని జెలెన్‌స్కీ బదులిచ్చారు. ఆ వెంటనే 'మీరు అదే సూట్‌లో ఉన్నారు. నేను మాత్రం మార్చుకున్నాను' అని గ్లెన్‌ను ఉద్దేశిస్తూ జెలెన్‌స్కీ చెప్పడంతో ట్రంప్‌తో పాటు అక్కడ ఉన్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్‌జెలెన్‌స్కీలు వైట్‌హౌస్‌లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమావేశం వాడీవేడిగా జరగడంతో అప్పుడు జెలెన్‌స్కీ వేసుకున్న డ్రెస్‌పై అమెరికా అధ్యక్షుడు సహా అక్కడి మీడియా విమర్శలు గుప్పించింది. టీ షర్టుతోనే వైట్‌హౌస్‌లో అధికారిక భేటీలో పాల్గొనడం విమర్శలకు కారణమైంది. ఆక్రమంలో కన్జర్వేటివ్ రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్.. "మీరెందుకు సూట్ వేసుకోలేదు? దేశంలోనే అత్యున్నత కార్యాలయాన్ని మీరు గౌరవించడం లేదని అనేకమంది అమెరికన్లు అనుకుంటున్నారు. అసలు మీకు సొంత సూట్ ఉందా?" అని జెలెన్‌స్కీని నేరుగా ప్రశ్నించారు. దానికి జెలెన్‌స్కీ బదులిస్తూ.. యుద్ధం ముగిసిన తర్వాత సూట్ వేసుకుంటానని వివరించారు. ఇక..తాజా భేటీలో.. జెలెన్‌స్కీ భార్య ఒలెనా జెలెన్‌స్కా రాసిన ఓ లేఖను ట్రంప్‌కు బహుకరించారు.

### ట్రంప్-కాలిఫోర్నియా గవర్నర్ మధ్య చిచ్చుపెట్టిన

# ఇండియన్ డ్రైవర్ యూటర్న్..

**కాలిఫోర్నియా,జనంసాక్షి**అమెరికాలో భారీ సెమీ - ట్రక్ నడుపుతున్న హర్జిందర్ సింగ్ అనే భారతీయుడు అక్రమంగా యూ-టర్న్ తీసుకుని, ముగ్గురి మృతికి కారకునిగా మారడం ఇప్పుడు అధ్యక్షుడు ట్రంప్-కాలిఫోర్నియా గవర్నర్ మధ్య వివాదాలకు కారణంగా నిలిచింది. ఫ్లోరిడా టర్న్‌పైక్ పై జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హర్జిందర్ సింగ్ అక్రమంగా యూ-టర్న్ తీసుకుంటున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ఒక కారు ఆ ట్రక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆ కారులోని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఫ్లోరిడా హైవే పెట్రోల్ అధికారులు ఈ ప్రమాదాన్ని సాధారణ రోడ్డు యాక్సిడెంట్ మాదిరిగా కాకుండా, హొమిసైడ్ ఇన్వెస్టిగేషన్ కేసుగా నమోదు చేశారు. అంటే చట్టవిరుద్ధ డ్రైవింగ్ కారణంగా ఇతరుల ప్రాణాలు పోయాయని భావిస్తూ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం. కాగా అమెరికాలో అక్రమంగా 2018 నుంచి ఉంటున్న హర్జిందర్ సింగ్ కాలికాలిఫోర్నియా స్టేట్ నుంచి కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేది ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. అక్రమ వలసదారు హర్జిందర్ సింగ్ లైసెన్స్ ఎలా పొందాడనే ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఫ్లోరిడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హైవే సేఫ్టీ అండ్ మోటార్ వెహికల్స్ డైరెక్టర్ దేవ్ కర్నర్ మాట్లాడుతూ.. హర్జిందర్ సింగ్ నేరపూరిత చర్యల కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అతను ఇప్పుడు కస్టడీలో ఉన్నాడు. చట్టాల ప్రకారం హత్య కేసును ఎదుర్కోనున్నాడు. అలాగే ఇమిగ్రేషన్ ఉల్లంఘన కేసునూ ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు. భారతదేశానికి చెందిన హర్జిందర్ సింగ్ చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటునప్పటికీ కాలిఫోర్నియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ మోటార్ వెహికల్స్ (డీఎంవీ) వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) 'ఎక్స్'లో తెలియజేసింది. ఇందుకు కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ కారణమని ఆరోపించింది. అతను అమెరికన్ ప్రజల భద్రతతో




ఆటలాడుకుంటున్నాడని పేర్కొంది. తమ సంస్థ ఇటువంటి నేరస్తులైన అక్రమ వలసదారులను అమెరికా నుండి బయటకు పంపేందుకు 24 గంటలూ పనిచేస్తున్నదని డీహెచ్ఎస్ పేర్కొంది. అయితే దీనికి కౌంటర్‌గా గవర్నర్ న్యూసమ్ ప్రెస్ ఆఫీస్ హర్జిందర్ సింగ్ యూఎస్‌లోకి ప్రవేశించిన సమయంలో ట్రంప్ అధ్యక్షునిగా ఉన్నారని పేర్కొంది. కాలిఫోర్నియా చట్టం ప్రకారం దేశంలో చట్టబద్ధమైన ఉనికి ఉన్నప్పుడే వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్ పొందుతారని తెలిపింది. సింగ్ 2018 సెప్టెంబర్‌లో కాలిఫోర్నియా సరిహద్దును అక్రమంగా దాటారని, అప్పుడు బోర్డర్ పెట్రోల్ అరెస్టు చేసిందని వివరించింది. ఆ తర్వాత సింగ్‌ను ఫాస్ట్-ట్రాక్ డిపోర్టేషన్ కోసం ప్రాసెస్ చేశారని తెలిపింది. ఆ తర్వాత 2019, జనవరిలో నోటీసు టు అప్పీర్ ఇచ్చిన తర్వాత ఆయనను ఐదువేల అమెరికన్ డాలర్ల ఇమ్మిగ్రేషన్ బాండ్‌పై విడుదల చేశారని, అప్పటి నుండి హర్జిందర్ సింగ్‌ఇమ్మిగ్రేషన్ ప్రక్రియల్లోనే ఉన్నాడని న్యూసమ్ ప్రెస్ వివరించింది.

## ఊపిరి పీల్చుకున్న పసిడి ప్రియులు..

**జనంసాక్షి:**ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా *బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. కొద్ది రోజులుగా పసిడి ధరలు.. తగ్గుముఖం పడుతున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం బంగారం ధరలు తగ్గాయి.*






## ఖాకీలకు పరీక్ష పెట్టిన..
# ఖబుతర్

- సోషల్ మీడియాలో పావురం ట్రోల్
- పావురం కథ పోలీసులకు సవాల్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :** ఓ హిందీ సినిమాలో సాలా ఏక్ మచ్చర్ ఆద్మీకో హిజ్డా బనాదియా అని నానా పాటేకర్ అన్నట్టుగా.,. ఓ పావురం బోధన్ పోలీసులకు పరీక్ష పెట్టింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓ పావురం హల్ చల్ చేసింది. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో ఓ పావురం కలకలం రేపింది. మండలంలోని భవానిపేట గ్రామంలో ఓ బాలుడికి పావురం దొరికింది. దాన్ని పరిశీలించి చూడగా పావురం కాలికి కోడ్ రింగ్ ఉండడంతో గూఢాచారి పావురం అంటూ ప్రచారం జరిగి సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యింది. దీంతో స్థానికులు ఆందోళన చెందారు. అదేవిదంగా రెక్కలపై కూడా కోడ్ లెటర్స్ రాసి ఉండడంతో గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పావురాన్ని స్వాధీనం చేసుకున్నారు. దానిని పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేపట్టారు. దీనిపై బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డిని వివరణ కోరగా అది గూఢాచారి పావురం కాదని, కేవలం రేసింగ్ పావురంగా గుర్తించినట్లు అయన తెలిపారు.

# క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

- టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా అధికారి శ్రీనివాస్



**ముత్తారం ఆగస్టు 19(జనంసాక్షి) :** క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా అధికారి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ముత్తారం ప్రాథమిక ఆరోగ్య తనిఖీ చేసి అధికారులతో మంగళవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించి క్షయ, హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతు న్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు క్షయ వంటి వ్యాధులను నివారించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు.గ్రామగ్రామాన ప్రజల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నిర్ధారణ కోసం విడివిడిగా శాంపిల్స్ సేకరించాలని సూచించారు.టీ.బీ సోకినట్లు నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ వ్యాధి పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.ఈ మేరకు మండలంలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల్లో టీబీ నియంత్రణ కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.ముత్తారంను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. వైద్య పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికి కూడా పరీక్షలు జరపాలని,తద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టేందేందుకు వీలవుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం ఒకటి నుండి రెండు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, శాంపిల్స్ సేకరణ జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి సోకేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి,ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.శాంపిల్స్ సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి శాంపిల్స్ సేకరించేలా ఒక్కో ఆరోగ్య ఉపకేంద్రాల వారీగా లక్ష్యాలు విధిస్తూ, వాటిని పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, హెచ్ఐవీ నియంత్రణ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ సమగ్ర నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్రావు, హెచ్ఈఓ, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఆశా కార్యకర్త ఆత్మహత్య



**సదాశివనగర్, ఆగస్టు 19 (జనం సాక్షి)** సదాశివ నగర్ మండలం పద్మాజీ వాడకు చెంది న మాదరి అంబిక (40 ఏళ్లు), ఆశా వర్కర్, నిన్న తన గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. విషయం తెలిసిన వెంటనే సదా శివనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమా చారం అందజేసి కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. మృతురాలు మాదరి అంబిక ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తూ, జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. భర్త మరణించగా, ఇటీవల తన కుమార్తెకు వివాహం జరిపింది. అప్పుల భారంతో పాటు ఒంటరితనం కారణంగా బాధపడుతూ గత కొంతకాలంగా ఆత్మహత్య ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యూరియా కొరత..కేంద్రందే బాధ్యత

- నాలుగు వంతెనల నిర్మాణం...నాకు సంతృప్తినిచ్చింది..!
- బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించ
- పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు : మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ ఆగస్టు19 (జనం సాక్షి):** రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90% తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మనూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు, తలారి రాజేష్, పొన్నం శ్రీకాంత్, చింతల పెల్లి గంగారెడ్డి, బత్తిని నాగరాజు, నరసింహారెడ్డి, ఏలేటి రాజేందర్, రాజీవ్, జలపతి రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, రాజారెడ్డి, మసుద్, శివ, రాజేష్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సారెస్పీని సందర్శించిన మంత్రి జూపల్లి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :** ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఉన్నారు. ఇద్దరు కలిసి ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువ ఇంద్రకరణ్ రెడ్డి ఉన్నారు. ఇద్దరు కలిసి ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నదికి వరదలు పెరిగే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆయన సూచించారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో
# సబ్సిడీపై పనిముట్లు

**సదాశివ నగర్ ఆగస్టు 19 (జనం సాక్షి)** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై పని ముట్లు అందుబాటులో ఉన్నాయని ప్రజాపతి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకో లని తలిపారు. చిన్న సన్న కారు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై అందిస్తున్న ట్లు తెలిపారు. మండలం ఎఫ్ఎం అండర్ ఫామ్ టార్గెట్ బ్యాటరీ ఫ్రూట్ మాన్యువల్లి ఆపరేటర్ స్ప్రాయర్ స్ 161 పవర్ రాశాక్ స్ప్రియర్ 24 రోటు వెయిటర్ సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 2 డిచావో కల్టివేటర్స్ ఎంబి క్లబ్ కేజీ వీల్స్ 12 బండు ఫార్మర్ జీరో పవర్ లీడర్ వన్, బ్రుష్ కట్టర్ టు పవర్ టిల్లర్ వన్ స్ట్రావ్ బాలేర్స్ టు రైతులకు పరికరాలు కావాల్సిన రైతులు దరఖాస్తు ఇవ్వగలరని అన్నారు. దరఖాస్తులు సంబంధించిన ఏఈఓకి రైతు వేదిక లో ఇవ్వాలని దరఖాస్తుకు కావాల్సిన ఫారాలు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టబుక్కు జిరాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటో ట్రాక్టర్ పరికరాల కొరకు ట్రాక్టర్ ఆర్ సి ఇవాళ అని తెలిపారు.

# సంపులో పడిన వ్యక్తిని కాపాడిన హైడ్రా

## చికిత్సల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలింపు




**హైదరాబాద్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** ముషీరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న సంపులో పడి గాయాలపాలైన వ్యక్తిని మంగళవారం హైడ్రా కాపాడింది. మంగళవారం ఉదయం అక్కడి వారు గ్రహించి హైడ్రా డీఆర్ ఎఫ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వగానే.. రెస్క్యూ టీం ఇన్‌ఛార్జి స్వామి నేతృత్వంలోని బృందం వెళ్లి ఆయనను కాపాడింది. కవాడిగూడకు చెందిన హరీష్(35)గా గుర్తించారు. సోమవారం రాత్రి ఎప్పుడో తాగిన మత్తులో పడిపోయి ఉంటాడని భావిస్తున్నారు. గాంధీ ఆసుపత్రిలో సంపు నిర్మాణం జరుగుతోంది. ఆ ఐరన్ చువ్వలు ఎత్తుగా ఉండడంతో బయటకు వచ్చే ప్రయత్నంలో గాయాల పాలయ్యాడు. సైడ్ వాల్ కోసం ఏర్పాటు చేసిన ఇనుప చువ్వలను కట్ చేసి గాయపడిన వ్యక్తిని హైడ్రా సిబ్బంది కాపాడారు. గాయపడిన వ్యక్తిని చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. తర్వాత గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాంధీలో చికిత్స పొందుతున్నారని హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది తెలిపారు.

*హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ గౌతమపురి కాలనీలో ఉన్న ది మోడల్ సిటీ హైస్కూల్‌లో ఒకటో తరగతి విద్యార్థి మహమ్మద్ రియాజ్ ఖాన్‌పై టీచర్ తబుస్సుమ్ బేగం క్రూరంగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుంది. క్లాసులో టీచర్ అడిగిన పుస్తకానికి బదులుగా రియాజ్ ఖాన్ వేరొక పుస్తకం ఇవ్వడంతో ఆమె ఆగ్రహానికి గురై, చిన్నారి వీపుపై వాతలు వచ్చేలా కొట్టింది. ఇంటికి చేరిన రియాజ్ ఖాన్ తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు ఆగ్రహించి, బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.*

# మహిమల క్యాదర్ రెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో కరీంనగర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీ నివాసి హిమల క్యాధర్ రెడ్డికి రైతు బరోసా కేటగిరీ లో రెండవ బహుమతి వరించింది. అలాగే రాజీవ్ యువ వికాసం కేటగిరీ లో కూడా కన్సోలేషన్ బహుమతి వరించింది. ఈ పోటీలో 94 ఎంట్రీ లలో 744 ఫోటోలలో మహిమల క్యాదర్ రెడ్డి కి అవార్డులు వచ్చాయి. ఈ అవార్డు ను మంగళవారం రోజు ( ఆగస్టు 19న) హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడంతో పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందించారు. రాష్ట్ర స్తాయిలో వరుసగా 15 సంవత్సరాల నుండి 18 అవార్డ్ లను అందుకున్నారు. ఈ సందర్భంగా బంధువులు, మిత్రులు మహిమాల క్యాదర్ రెడ్డిని అభినందించారు.

# తాళం వేసిన ఇల్లులే టార్గెట్..!

## మంథనిలో తాళం వేసి ఉన్న మరో ఇంటిలో దొంగతనం
## భయాందోళనలలో మంథని ప్రజలు



**మంథని, (జనంసాక్షి) :** తాళం వేసి ఉన్న ఇల్లులనే దొంగలు టార్గెట్ చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో తాళం వేసి ఉన్న మరో ఇంటిలో దొంగతనం జరిగింది. మంథని పట్టణంలోని రావులచెరువు కట్ట వీధిలో గల రాంపల్లి ఆనంద్ ఇంట్లో చోరీ జరిగింది. ఆనంద్ దాదాపు గత పది రోజులుగా వరంగల్ లో ఉంటున్నాడు. అయితే ఆనంద్‌కు తెలిసిన వ్యక్తిని సోమవారం సాయంత్రం తమ ఇంటి వైపు వెళ్లి చూడమని ఆనంద్ తెలపడంతో ఆ వ్యక్తి ఇంటికి వచ్చి చూడగా, కిటికీ గుండా దొంగలు ప్రవేశించి ఇల్లంతా చిందరవందరగా ఉన్న విషయాన్ని గ్రహించి ఆనంద్ కు ఫోన్ లో విషయం తెలిపారు. మీ ఇంట్లో దొంగలు పడ్డారు. మరి ఏమి నష్టం జరిగిందో ఇంకా తెలియాల్సి ఉంది. ఈ దొంగతనం ఎప్పుడు జరిగిందో కూడా తెలియని పరిస్థితి ఉందని తెలపటం తో ఆనంద్ హుటాహుటిన మంథని కి ప్రయాణం అయ్యాడు. మంగళవారం వచ్చి ఆనంద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో విషయాలన్నీ తెలిసే అవకాశం ఉంది.

# ప్రారంభోత్సవాలకు ముస్తాబైన ఇందిరమ్మ ఇండ్లు





- లబ్దిదారులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం
- పల్లె దవాఖాన, ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**ఎడపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి పరిశీలించారు. జైతాపూర్‌లో 74 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమై, వివిధ దశలలో కొనసాగు తున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటిలో 15 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఒక్కో ఇంటి వారీగా పరిశీలన జరిపారు. ఒకటి, రెండు ఇండ్లకు సంబంధించి తుది దశలో అసంపూర్తిగా ఉన్న చిన్నచిన్న పనులను గుర్తించిన కలెక్టర్, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ళకు బిల్లుల చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగాయా? అని ఆరా తీశారు. చివరి విడతగా లక్ష రూపాయలు రావాల్సి ఉందని లబ్దిదారులు తెలుపగా, వెంటనే లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళకు విద్యుత్ కనెక్షన్, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి సదుపాయాలను సత్వరమే కల్పించాలని ట్రాన్స్ కో డీఈ ముఖ్తార్ ను, ఆర్.డబ్ల్యు.ఎస్ డీఈ రాకేష్ లకు సూచించారు. ప్రారంభోత్సవాల నాటికి, ఏ ఒక్క చిన్న పని కూడా పెండింగ్ లో లేకుండా, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ఇళ్ళ ఆవరణలో ఖాళీ స్థలం ఉన్న చోట పూలు, పండ్ల మొక్కలు నాటించాలని అన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో, అర్హులైన ఇతర లబ్దిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు.

కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల విషయంలో అనవసర ఆడంబరాలకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే వాటికి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైతాపూర్ లో 15 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటికి ప్రారంభోత్సవాలు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు అందరూ వెంటనే నిర్మాణాలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాద్రి, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సూరిబాబు, గ్రామస్తులు ఉన్నారు.

ఎడపల్లి మండలం జైతాపూర్, తానాకలాన్ గ్రామాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జైతాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రూర్బన్ పథకం కింద నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనానికి విద్యుత్ వసతి లేకపోవడా న్ని గమనించి, తక్షణమే విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రూ. లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన భవనాలకు చిన్నచిన్న సదుపాయాలు కల్పించే విషయంలో తాత్సారం చేయడం వల్ల అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ నూతన భవనాలకు పూర్తి స్థాయిలో వసతులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ తానాకలాన్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులు ఎవరైనా పంటలు సాగు చేస్తుంటే, వారికి కూడా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అయితే, వారు పంటలు వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :** జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 5630 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని, ఈ సంవంత్సరం1500 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలలు కోతకు వచ్చాయని తెలిపారు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు నేరుగా పంటను.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందిస్తోందని అన్నారు. ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని, కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేని, తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుందని, రైతు కేవలం ఒక ఎకరానికి 1000 రూపాయల చొప్పున జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి, నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ. 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తారని వివరించారు. చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు విస్తీర్ణం ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడి విస్తీర్ణంలో సాగు చేసే వారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ విషయాలను రైతులకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ, లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓ లు పాల్గొన్నారు.







# ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి
- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలి
- వినాయక చవితి, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ బ్యూరో, జనం సాక్షి :** ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని, సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఆరా తీశారు. అలాగే గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్ లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వినాయక ప్రతిమను ప్రతిష్టించ దలచినవారు ముందస్తుగా జిల్లా పోలీసులకు ఆన్లైన్ https://police portal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసు అధికారులు ఆడిషనల్ ఎస్పీ జి. రమేష్ ఉత్తమ సేవ, ఆర్ ఎస్సై అశోక్ మహోన్నత సేవా పథకం, ఎస్సై ఖాలీలుల్లా ఖాన్, ఏఎస్సై లు వెంకట్ రెడ్డి, రవి ప్రసాద్, ఏఆర్ ఎస్సై లు యాదగిరి రెడ్డి, రవి కుమార్, హెడ్ కానిస్టేబుల్ మోహన్ రావు, గోవర్ధన్ రెడ్డిలకు సేవా పతకాలు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, డీసీఆర్బీ డీఎస్పీ రవి కుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శితో పాటు నిమ్స్ డైరెక్టర్‌కు లోకాయుక్త నోటీసులు జారీ చేసింది. కరోనా సమయంలో నిమ్స్‌లో బెడ్లను అమ్ముకున్నట్లు ఆరోపిస్తూ మన్నె రాందాస్ అనే వ్యక్తి పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు**

**నల్గొండ బ్యూరో, జనంసాక్షి :** జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలతో సహా పోలీస్ కు సమాచారం ఇవ్వాలని, ప్రతి శాఖ రోడ్ మ్యాప్ తయారు చేసుకోవాలని, పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడే విధంగా చూడాలని, ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డీఎస్పీ లతో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని, వినాయక విగ్రహాలను నిమర్జనం చేసే చెరువులలో పూడిక తీసి, ముందే చెరువుల్లో నీరు ఉండేలా చూసుకోవాలని, పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలను మున్సిపల్ లో కమిషనర్లు, పంచాయతీ అధికారి చూడాలని, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు, రహదారులకు చిన్నచిన్న గుంతలు పూడ్చడం వంటివాటిపై దృష్టి సారించాలని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించేలా చూడాల్సిందిగా కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. ప్రతి విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, పోలీస్ తరఫున గట్టి బందోబస్తుతో పాటు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అంతకుముందు శాంతి కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏఏ ఖాన్, నేతి రఘుపతి, సలీం, నాగం వర్షిత్ రెడ్డి, శౌరయ్య, లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించరేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, ఇందుకుగాను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు, చెరువుల వద్ద విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, జనరేటర్, రోడ్లపై గుంతలు పూడ్చాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఏసీపీ మౌనిక, ఆర్డీఓ లు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, ట్రాన్స్ పోర్ట్ డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ ,ఇతర అధికారులు, శాంతి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



- ఆమనగల్ మండల తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట
- రికార్డుల్లో తప్పులను సవరించేందుకు రూ.1 లక్ష లంచం
- లంచం తీసుకుంటూ పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ రమేష్
- ఇంటి నంబర్ ఇవ్వడానికి 15 వేల డిమాండ్
- రంగారెడ్డి జిల్లా రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ వెల్లడి



# ఏసీబీ వలలో... లంచావతారులు

## తాండూర్ ముస్సిపల్‌లో ఏసీబీ దాడులు..



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :** జిల్లాలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఆయా శాఖలో పనిచేస్తూ ఆ శాఖను ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. నెలసరి ప్రభుత్వ జీతం పొందుతున్న పని కోసం అధికారుల దగ్గరకు వస్తే లంచం ఇస్తే కానీ ఫైలు ముందుకు కదలలేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. అధికారులు పనికి లంచం అడుగుతున్నారని సామాన్యుడు ఫిర్యాదు చేస్తే సాక్ష్యం ఏదని ప్రశ్నించే ఈ రోజుల్లో ఇదిగో సాక్ష్యం అంటూ ఏసీబీ అధికారులు జిల్లాలో వరుసగా దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే కలెక్టరేట్లో ఏసీబీ దాడులు అధికారి వారం తిరగకముందే జిల్లాలో మరొక కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించి లంచం తీసుకుంటుండగా ఒక అధికారిని పట్టుకున్నారు. సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డివిజన్ డి.ఎస్.పి ఆనంద్ కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బెజ్జ రమేష్ సర్వే నంబర్ 26 లో ఉన్న ఒక ప్లాట్ కు ఇంటి నంబర్ ఇవ్వడానికి అర్జీ దారుని నుంచి 15వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ తెలియజేశారు. ఒక వ్యక్తి సర్వే నెంబర్ 26 లో ప్లాట్ కొనుగోలు చేసి రేకులతో షెడ్డు నిర్మాణం చేసి ఇంటి నంబర్ ఇవ్వాలని తాండూరు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని పరిశీలించిన సీనియర్ అసిస్టెంట్ రమేష్ 15 వేల లంచం ఇస్తేనే గాని ఇంటి నెంబర్ ఇవ్వాలని తెలియజేశారు. ఇంటి నెంబర్ ఇవ్వడానికి 15000 రూపాయలు ఎక్కువ అవుతుందని తగ్గించాలని దరఖాస్తుదారుడు అడిగిన స్థానికుడవు కాబట్టి 15 వేల తో సరిపెట్టుకుంటున్నానని వేరే అయితే అధికంగా తీసుకుంటానని చెప్పినట్లు తెలియజేశారు. దీంతో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి తమను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి సీనియర్ అసిస్టెంట్ రమేష్ 15 వేల లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నట్లు తెలియజేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు. అవినీతి వాటలో ఇంకే అధికారి అయిన పాత్ర ఉందేమోనని విషయమై దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు పనిచేయడానికి లంచం అడుగుతే తమను సంప్రదించాలని టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

### ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఒక వ్యక్తి తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేయడానికి, రికార్డుల్లోని తప్పులను సవరించడానికి రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవిలను ఏసీబీ అధికారులు రూ.50,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ బృందం విచారణ చేపట్టి, లంచం స్వీకరిస్తుండగా వీరిని అరెస్టు చేసింది.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో కొనసాగాలి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** వినాయక చవితి పర్వదినం, గణేష్ నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతాయని, ప్రజలంతా ప్రశాంతమైన వాతావర ణంలో ఉత్సవాలను జరుపుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చందానగర్ ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కొన్ని మార్గదర్శకాలు విడుదల చేశారు. గణేష్ మండపాలవద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రత్యేక నిఘాను పెంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలకు పూనుకోవాలని, ఇందుకోసం నిర్వాహకులు సంబంధిత పోలీసుల సహకారం తీసుకోవాలని సీఐ సూచించారు. సిపి అవినాష్ మహంతి సూచించారు. గణేష్ మండపాలకు ముందస్తు అనుమతిని పొందడంతో పాటు విద్యుత్తు, పోలీస్ ప్రొటెక్షన్, క్రేన్లు, సిసి టివిల ఏర్పాటు తదితర కీలకమైన అంశాలపట్ల జవాబుదారీతనంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గణేష్ మండపాల వద్దకానీ, ఆయా ప్రధాన కూడళ్ల వద్దగానీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఇందుకోసం జిహెచ్ఎంసి, ఫైరింగ్, విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ తదితర సంబంధిత అన్ని ప్రభుత్వ యంత్రాంగాలను సమన్వయం చేసుకొని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఆయా మండపనిర్వాహకులను ఆయన కోరారు. అధికారులు ఒకరికొకరు పూర్తి సమన్వయంతో, సహకారంతో గణేష్ నవరాత్రులను కొనసాగించాలని, ఎక్కడా ప్రజలు, ప్రత్యేకించి మహిళలు అసౌకర్యానికి, అభద్రతా భావానికి లోను కాకుండా ప్రభుత్వ అధికారులు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మండపాల వద్ద, ప్రధాన రహదారుల వెంట, ట్రాఫిక్కు అంతరాయం కలిగే ప్రత్యేక ప్రదేశాల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసి రాకపోకలు సజావుగా సాగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా మండపాల వద్ద, గణేష్ నిమజ్జనం ప్రాంతాలవద్ద ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సిఐ విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం... ఓ నిండు ప్రాణం బలి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం, రాష్ డ్రైవింగ్ కారణంగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. చందానగర్ సిఐ వెల్లడించిన వివరాల ప్రకారం, రాత్రి 9 గంటల సమయంలో 100 డయల్ ద్వారా చందానగర్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. చందానగర్ బస్ స్టాప్ వద్ద తీవ్ర గాయాలతో ఓ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, మద్యం కోసం రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగి ఉండవచ్చని భావించి చేపట్టగా, పటాన్చెరువు నుంచి సిబిఎస్‌కు వెళ్తున్న 08 జెడ్ 0170 ఆర్టీసీ బస్ డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందానగర్ సిఐ తెలిపారు.

## సోనీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కేబీసీ భాగస్వామ్యం

- భీమ్ పేమెంట్స్ యాప్ ప్రత్యేక 'గోల్డెన్ వీక్'
- అమితాబ్ బచ్చన్‌తో కలిసి గేమ్ ఆడే అవకాశం

**ఖైరతాబాద్, ఆగస్ట్ 19 (జనం సాక్షి) :** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్(ఎన్.సీ.ఎస్.ఎల్) రూపొందించిన భారత దేశపు స్వదేశీ పేమెంట్స్ యాప్ భీమ్ యాప్, దేశ వ్యాప్తంగా సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ చెల్లింపుల వ్యాప్తిని మరింత విస్తరించడానికి, అత్యంత ప్రసిద్ధ గేమ్‌షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)' ద్వారా సోనీ ఎంటర్‌టైన్ మెంట్ టెలివిజన్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ఎన్.బి.ఎస్.ఎల్ ప్రతినిధి లలితా నటరాజ్ మంగళ వారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదా రుల కోసం మాత్రమే, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ తొలిసారిగా ప్రత్యేక వారపతిప్ కేబీసీని అందిస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారులకు అమితాబ్ బచ్చన్‌తో కలిసి గేమ్ ఆడే స్వర్ణావకాశాన్ని అందిం చడానికి రూపొందించ బడిందన్నారు. 'గోల్డెన్ వీక్' రిజిస్ట్రేషన్-25 సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 10 వరకు, ప్రత్యేకంగా భీమ్ పేమెంట్స్ యాప్‌లో మాత్ర మే అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా 10 మంది పోటీదారులను ఎంపిక చేస్తా రని, వారికి కేబీసీ సెట్లోకి వచ్చి అమితాబ్ బచ్చన్ తో గేమ్ ఆడే గోల్డెన్ ఎంట్రీ లభిస్తుందన్నారు. ఈ 10 మంది పోటీదారులతో ఐదు ఎపిసోడ్‌ల ప్రత్యేక గేమ్ షో వారాన్ని నిర్వహించి, సోనీ ఎంటర్‌టైన్ మెంట్ టెలివిజన్‌లో ప్రసారం చేస్తారని చెప్పారు.

## నాంపల్లి పీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నాంపల్లి పీహెచ్‌సీకి 10 లక్షల మంజూరు - జిల్లా కలెక్టర్ త్రిపాఠి భరోసా**



**మర్రిగూడ,నాంపల్లి, ఆగస్టు 19( జనం సాక్షి) :** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి, ఏఎన్‌సీ కేసులు, డ్రగ్స్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. ఈ నెలలో ఆసుపత్రిలో రెండు ప్రసవాలు జరిగాయని పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ భవాని కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అందిస్తున్న ఆరోగ్య విద్య, పౌష్టికాహారం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, పీహెచ్‌సీకి సమావేశ మందిరం అవసరమని ప్రతిపాదన రాగానే 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ప్రకటించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నాటిన మొక్కలను పరిశీలించారు. తరువాత కలెక్టర్ నాంపల్లి తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో పరిశుభ్రత, వంటగది, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి విద్యాసామర్థ్యాలను కూడా పరిశీలించారు. పాఠశాలకు కిచెన్ మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఇప్పటికే డైనింగ్ హాల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ భవాని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగిగా ఇమ్రాన్ అహ్మద్‌కు పురస్కారం

**భద్రాద్రి, కొత్తగూడెం (జనం సాక్షి) :** ఇటీవల 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొత్తగూడెం ఐ డి ఓ సి లో జరిగిన సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయ ఉర్దూ ఆఫీసర్ యం డి. ఇమ్రాన్ అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. టీబి మేసా రాష్ట్ర కోశాధికారిగా వ్యవహరిస్తున్న ఇమ్రాన్ అహ్మద్ కు ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందనలు ప్రకటించారు.

# నా ఇల్లును మార్టిగేజ్ చేసుకున్న మార్వాడిలు

- దౌర్జన్యంగా 50 లక్షలకు అమ్మి.. మా కుటుంబాన్ని రోడ్డుపాలు చేసింద్రు
- చర్యలు తీసుకోండంటూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు బాధితులు యాదగిరి, స్వరూపల విన్నపం




**హైదరాబాద్, (జనంసాక్షి) :** బలవంతంగా నా ఇల్లును మార్టిగేజ్ చేసుకొని 50 లక్షలకు అమ్మి వేసి మా కుటుంబాన్ని రోడ్డుపాలు చేసిన మర్వాడిలపై చర్యలు తీసుకోవాలని నగరంలోని జవహర్ నగర్ దమ్మాయిగూడకు చెందిన దళిత దంపతులు యాదగిరి, స్వరూపలు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు కె.లక్ష్మీ నారాయణలకు విన్నవించారు. మంగళవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో బాధితులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ ఉద్యోగినైన నాకు అప్పు అవసరం లేదని చెప్పిన మర్వాడి వ్యాపారి రామ్ దేవ్ బాటియా తన రౌడిలను నా ఇంటికి పంపి ఇంటి కాగితాలను బలవంతంగా తీసుకొని పోయి మార్టిగేజ్ చెయించి 50 లక్షలకు నా ఇల్లును అమ్ముకున్నారని బాదితుడు యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడిలపై జవహర్‌నగర్ పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారని వివరించారు. ఇందుకు స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రాచకొండ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సీఎంకు పాఠశాల విద్యార్థుల లేఖ



### కలెక్టర్ సారు మా టీచర్‌ను మాకు పంపించండి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చెరుకుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో 46 మంది విద్యార్థులు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తమ చదువును కొనసా గిస్తున్నారు ఇప్పటి వరకు ఇద్దరు ఉపాధ్యా యులు శివారెడ్డి సుష్మ విద్యార్థులకు విద్యను బోధించేవారు కానీ గత వారం రోజుల క్రితం సుష్మా అనే ఉపాధ్యాయు రాలు చెరుకు పల్లి పాఠశాల నుండి గండిపేట పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్ళింది దాంతో పాఠశాలలో ఒకరే టీచర్ చదువు బోధించడం వల్ల మాకు చాలా ఇబ్బందిగా ఉంది మేము చదువును నష్టపోతున్నామని కాబట్టి సుష్మ టీచర్ ను తిరిగి పాఠశాలకు పంపించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు విద్యార్థులు ఇప్పటికే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్లతో గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు చదువు నష్టపోతు న్నారని అటు ఉపాధ్యాయ సంఘా లు ఇటు విద్యార్థి సంఘాలు పలువురు గ్రామస్తులు ఆందోళన బాట పట్టిన విషయం విదితమే..



# అంగన్‌వాడీల్లో పారదర్శకత

- లబ్దిదారులకే పోషకాహారం చేరేలా ఫేస్ రికగ్నిషన్ సిస్టంను విజయవంతంగా అమలు
- 75 శాతం లబ్దిదారులకు ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు ద్వారా టేక్ హోం రేషన్
- కేంద్ర పోషన్ ట్రాకర్‌లో వెల్లడి
- సిబ్బందిని అభినందించిన మంత్రి సీతక్క
- ఎఫ్‌ఆర్‌ఎస్‌ను మరింత విస్తృతంగా అమలు చేయాలని ఆదేశాలు



హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) : అంగన్వాడీ సేవల్లో తెలంగాణ మరో ముందడుగు వేసింది. లబ్ధిదారులకు నిజమైన పారదర్శకతతో పోషకాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ్ ట్రాకర్ యాప్‌లో స్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)ను సమగ్రంగా అనుసంధానం చేసింది. అంగన్వాడీ సిబ్బంది లబ్ధిదారుల వివరాలను మొదటిసారి నమోదు సమయంలో ఈ కేవైసీ, లైవ్ ఫోటో క్యాప్చర్ ద్వారా నమోదు చేస్తారు. ఆ తరువాత ప్రతి నెల టేక్ హెూం రేషన్ (టీహెచ్ఆర్) పంపిణీ సమయంలో ఫేస్ మాచింగ్ ప్రక్రియను అనుసరించి సరైన లబ్ధిదారునికే సరకులు అందజేస్తారు. ఈ విధానం వలన నిజమైన లబ్ధిదారులకే పోషకాహారం చేరుతుంది. పోషకాహారం పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో అంగన్వాడీల ద్వారా పోషకాహారాన్ని మెరుగు పరిచేందుకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అయితే లబ్ధిదారులకే పోషకాహారం అందించాలన్న ఉద్దేశంతో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని తెలంగాణలో పక్కాగా అమలు చేస్తున్నారు. మంత్రి సీతక్క వరుస సమీక్షలతోఎఫ్ఆర్ఎస్ నమోదు శాతం గణనీయంగా పెరుగుతోంది.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18,59,978 మంది టేక్ హెూమ్ రేషన్ (టీహెచ్ఆర్) లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 74.32 శాతం మందికి ఇప్పటికే ఎఫ్ఆర్ఎస్ ద్వారా పోషకాహారం పంపిణీ జరుగుతోందని కేంద్ర పోషన్ ట్రాకర్ లో వెల్లడైంది. అంటే లక్షిత లబ్ధిదారులే సద్వినియోగం చేసుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం పారదర్శకతను అమలు చేస్తోంది. ఈ విధానం వలన పాలు, గుడ్లు, బాలమృతం వంటి పోషకాహార సరుకులు ఎటువంటి దారి మళ్లింపులు లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికి చేరుతున్నాయి. ప్రభుత్వం దీన్ని ఇంకా విస్తరించి 90 శాతం కవరేజ్ లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఆ దిశగా అంగన్వాడీ సిబ్బందిని శిక్షణ ఇచ్చి, సాంకేతిక వనరులను మరింతగా వినియోగించేందుకు చర్యలు ప్రారంభించింది. రాబోయే నెలల్లో మరింత మంది లబ్ధిదారులు ఈ వ్యవస్థలో నమోదు కాబోతున్నారు.

ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఫేస్ రికగ్నిషన్ సిస్టం వలన లబ్ధిదారులకే సరుకులు అందుతున్నాయి. ఇది పోషకాహారం పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చింది. తెలంగాణ ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. మా లక్ష్యం 90 శాతం కంటే ఎక్కువ నమోదు సాధించడం. ప్రతి చిన్నారికి, ప్రతి తల్లికి సరైన సమయానికి పోషకాహారం చేరేలా ప్రభుత్వం చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలనిస్తున్నాయి" అని పేర్కొన్నారు. అంగన్వాడీ సేవల్లో ఎఫ్ఆర్ఎస్ వినియోగంతో విశేష ప్రగతిని సాధించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు.




## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ

ముంబయి, ఆగస్ట్19 (జనంసాక్షి) : 17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పూర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

# ప్రాజెక్టులకు జలకళ

- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టుల సందర్శనకు పర్యాటకులు రాక



హైదరాబాద్, ఆగస్ట్19 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్ర, సింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి నిల్వ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు ఎత్తివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు ఎత్తినట్లు అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఫ్లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు-తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి
## చిన్నారెడ్డి సంపూర్ణ మద్దతు

**సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని స్వాగతించిన చిన్నారెడ్డి**

హైదరాబాద్ (జనంసాక్షి) : భారత దేశ ఉప రాష్ట్రపతి ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని చిన్నారెడ్డి సంపూర్ణంగా స్వాగతించారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, వివాద రహితులు అయిన సుదర్శన్ రెడ్డి పేరును ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించడం గొప్ప విషయం అని చిన్నారెడ్డి అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేని, న్యాయ కోవిదులు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి సేవలు ప్రస్తుతం దేశానికి అవసరమని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని అన్ని పార్టీలు మద్దతును ఇచ్చి గెలిపించాలని చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

**సుప్రీంలో సునీత లాయర్ వాదన**

**సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్**

న్యూఢిల్లీ, ఆగస్టు19 (జనంసాక్షి) : వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు-సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు.

## మద్యంమత్తులో ఆటో డ్రైవర్ దురాగతం

**తనిఖీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన డ్రైవర్**

ముంబై, ఆగస్ట్19 (జనంసాక్షి) : మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగు చూసింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ డ్యూటీలో ఉన్న మహిళా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దాదాపు 120 మీటర్లు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన సతారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. సతారా నగరంలోని ఓ కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ఆటోని డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ భాగ్యశ్రీ జాదవ్ ఆపింది. అయితే, ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఫైన్ తప్పించుకునేందుకు ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఆటోకు అడ్డుపడింది. అయినా లెక్కచేయ కుండా డ్రైవర్ ఆమెను ఢీకొట్టి అలాగే ఈడ్చుకుంటూ వెళ్లాడు. అప్రమత్తమైన స్థానికులు ఆటోను వెంబడించి ఆపారు. అనంతరం డ్రైవర్‌ను పట్టు-కుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు-తెలిసింది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్‌ను దేవరాజ్ కాలేగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన దృష్యాలు వైరల్ అవుతున్నాయి.

## అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర సమర్పణ



వేములవాడ, ఆగస్టు19 (జనంసాక్షి) : వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని శ్రీ పార్వతి అమ్మవారి కోసం సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు- చీరను తయారు చేశారు. ఈ పట్టు-చీరను మంగళవారం నాడు ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయికి అందజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఇలా పార్వతి అమ్మవారికి పట్టు-చీరను సమర్పిస్తుంటానని నల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్‌ఆర్‌సి సీరియస్

**నివేదిక సమర్పించాలని ఆదేశం**

హైదరాబాద్, ఆగస్టు19 (జనంసాక్షి) : హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్ తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలు పెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతా పూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయిం చింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్‌ను పైకి లేపేం దుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు.

# విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించండి

- అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకున్న కఠినంగా స్పందించండి
- హైదరాబాదులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులను వేగవంత చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను వెను వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సీఎం సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. మానవీయ కోణంలో ఆలోచించి కేబుల్ వైర్లను తొలగించాలని గత సంవత్సర కాలంగా కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు నోటీసులు ఇచ్చాం, కావలసిన సమయం ఇచ్చాం అయినావారు స్పందించకపోవడంతో ప్రజల ప్రాణానికి ముప్పు ఏర్పడిందని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని యావత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించే కార్యక్రమంపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకుంటే అధికారులు, సిబ్బంది వెంటనే కఠినంగా స్పందించాలని వాటిని తొలగించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ కనక్షన్ తీసుకునేవారు విద్యుత్ శాఖ సిబ్బంది సహాయంతోనే ఏర్పాటు చేసుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తుల ద్వారా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం మూలంగా ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు సంబంధించి కన్సల్టెంట్ సమర్పించిన డిపిఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) పై సమావేశంలో చర్చించారు. సాగునీరు సమృద్ధిగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ ఎత్తిపోతల పథకాల కింద విద్యుత్ సరఫరా, వినియోగం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్కోసిఎండి. హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370